1
నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం 7 జులై 2023



గొర్రెలకాపరులు ఆర్థికంగా ఎదగాలి

- జీవనోపాధికి గొర్రెల పంపిణీ
- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

నవతెలంగాణ జోగిపేట

గొర్రె కాపరులు ఆర్థికంగా ఎదగాలని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. గురువారం అందోల్ క్యాంపు కార్యాలయంలో రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాయికోడ్ మండలం నాగన్ పల్లి గ్రామానికి 12 యూనిట్లు మంజూరు కావడంతో 252 గొర్రెలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గొర్రెల కాపరులు తమ గొర్రెలను అమ్ముకొని ఇతర పనులకు వెళ్లేవారని, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ గొర్రెల కాపరులకు జీవన ఉపాధి కోసం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టి వారి జీవితాలలో వెలుగును నింపారన్నారు. దీంతో వారి జీవన విధానంలో మార్పులు చోటు చేసుకుంటాయన్నారు. సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని అద్భుతంగా ముందుకు తీసుకుపోయేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారని, అక్కడక్కడ గొర్రె కాపర్లు గొర్రెలను అమ్ముకుంటున్నారన్న ఆరోపణలు వస్తున్నాయని, అలా కాకుండా గొర్రెలను దిన దిన అభివృద్ధి చెందేలా చూసుకోవాలన్నారు. దీంతో ఆర్థికంగా కూడా ఎదిగే అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతరం గొంగళి ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అందోల్ నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ ఎల్లయ్య, అందోల్ ఎంపీపీ జోగు బాలయ్య, వైస్ ఎంపీపీ పట్లోళ్ల మహేశ్వర్ రెడ్డి, పశువైద్య శాఖ ఏడి బాలాజీ, డాక్టర్ హర్ష, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, భూమయ్య, జైపాల్ నాయక్, అనిల్ రాజ్, గొర్రె కాపర్లు పాల్గొన్నారు.

పంచాయతీల్లో మోగిన సమ్మె నగారా



- సిబ్బంది, కార్మికుల్ని పర్మినెంట్ చేయాలి
- కనీస వేతనం రూ.26 వేల కోసం డిమాండ్
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 6300 మంది సమ్మెబాట
- మండల కేంద్రాల్లో ఆందోళనలు
- సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె: జేఏసీ నేతలు



"మబ్బున లేచి రాత్రయ్యేదాక ఊరందర్కీ సేవ చేస్తం. రోడ్లుదువాలె. చెత్తెత్తాలి. జంతువుల, మనుషుల శవాలెత్తేయాలి. మోరీలు సాబ్‌చేయాలి. చెట్లుచెదారం శుభ్రం చేయాలి. ఇంటింటి చెత్తనెత్తుకెళ్లాలి. దుమ్ముధూళీ...గబ్బువాసన అయినా భరిస్తం. పండగపబ్బంలేకుండ పనిచేస్తం. లీడర్లు, అధికారులు చెప్పిన పనులన్నీ చేయాలి. మురికెత్తి మురికిలబతికే మాకు జీతం పెంచితే ఏంపోతది. వచ్చే జీతం...పెరిగిన ధరలతో బతికేదెట్ల..? పస్తులుండి పని చేస్తున్నం. మా కష్టం చూసైనా మాకు జీతం పెంచాలి" ఇదీ కంది గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలు పద్మ ఆవేదన.



"పాతికేళ్లుదాటింది నేను పనిచేయబట్టి. గిదే బతుకు. ఊరంతా శుభ్రంగా ఉంచాలి. ఏ పనైనా మేమే చేయాలి. పొద్దుమాపుండదు. రోజులో ఎంత పనిచేసినా ఒడవదు. గీ మురికి పనులెవరు చేస్తరు. గంత కష్టపడుతున్నా మా గురించి ఆలోచిస్తలేరు. ఇచ్చే ఎనిమిదివేలు పూటకు సరిపోవు. వేరే పనేమీ చేసేట్లులేదు. కేసీఆర్ మమ్ముల్ని దేవుళ్లన్నంత మాత్రాన మా కడుపు నిండదు. జీతం పెంచితే మా కుటుంబం కడుపులు నిండుతాయి. రూ.18 వేల జీతం పెంచే వరకు పనులు చేయం. సమ్మెలోనే ఉంటం" ఇదీ హత్నూర మండలానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు వెంకటయ్య మనవేధన.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

మట్టిని ఎత్తి మట్టిలో మగ్గే గ్రామ పంచాయతీ కార్మికుల ఆవేదన ఒక్క పద్మ, వెంకటయ్యదే కాదు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 6300 మందిదీ ఇదే వేతన. జాతీయ స్థాయిలో ఇచ్చే స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, ఆదర్శ గ్రామ పంచాయతీ ఆవార్డులకు తెలంగాణ నుంచే ఎక్కువ పంచాయతీలు ఎంపికయ్యాయి. అందులో సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాలు అగ్రస్థానంలో నిలిచాలి. గ్రామాల్ని అద్దంలా ఉంచడంలో శ్రమపడుతున్న కార్మికులు, ఉద్యోగులకు జీతభత్యాలు పెంచడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. 14 రోజుల క్రితం రాష్ట్ర స్థాయిలో పంచాయతీరాజ్ కమిషనర్‌కు గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ఇచ్చారు. 17 ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నెల 5 వరకు వాటిని పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలోకి వెళ్తామని ప్రకటించారు. జేఏసీ ఇచ్చిన సమ్మె నోటీస్‌ను అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోయే సరికి సమ్మె అనివార్యమైందని జేఏసీ స్పష్టం చేస్తుంది. జేఏసీ పిలుపు మేరకు సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లో ఉన్న 1615 గ్రామ పంచాయతీల్లో గురువారం సమ్మె నగారా మోగింది.

మండల కేంద్రాల్లో ఆందోళనలు

సమ్మెలో భాగంగా గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు మండల కేంద్రాల్లో ఆందోళనకు దిగారు. మండల కేంద్రాల్లోని తహసిల్దార్ కార్యాలయాల ముందు టెంట్లు వేసుకుని సమ్మె చేస్తున్నారు. ఊర్లల్లో ఏలాంటి పనులు చేయకుండా కార్మికులు పోరాటంలోకి దిగారు. కంది మండల కేంద్రంలో వందలాది మంది ఉద్యోగులు, కార్మికులు సమ్మెలోకి వెళ్లారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు సమ్మె శిబిరాన్ని ప్రారంభించారు. కార్మికులు, ఉద్యోగులు ఐక్యంగా పోరాడితే ప్రభుత్వం దిగి వస్తుందన్నారు. వేతనాల్ని పెంచి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పటాన్‌చెరు, హత్నూర్‌లో జరిగిన సమ్మె శిబిరాల్ని ఆయన సందర్శించారు. సమ్మెలో పాల్గొని కార్మికులు, ఉద్యోగుల పోరాటానికి సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. సదాశివపేట మండల కేంద్రంలో జరిగిన సమ్మెలో జేఏసీ నాయకులు ప్రవీణ్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం దిగివచ్చి సమస్యల్ని పరిష్కరించే వరకు ఊర్లల్లో ఏలాంటి పనులు చేయకుండా సమ్మెను కొనసాగిస్తామన్నారు. సిద్దిపేట జిల్లాలోని జగదేవ్‌పూర్, నంగునూర్ ఇతర మండల కేంద్రంల్లో వేలాది మంది కార్మికులు సమ్మె చేశారు. మెదక్ జిల్లాలోని టేక్మాల్, పెద్ద శంకరంపేట, కొల్చారం ఇతర మండలాల్లో కూడా కార్మికులు, ఉద్యోగులు సమ్మె చేశారు.

పనులు బంద్ చేస్తే కంపు కంపు

6300 మంది పారిశుద్ధ్య కార్మికులతో పాటు 3 వేల మంది కారోబార్లు, బిల్ కలెక్టర్లు ఇతర ఆపరేటర్లు కలిపి పది వేలకు పైగా గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులున్నారు. వీరంతా సమ్మెలో భాగంగా గ్రామాల్లో ఏ రకమైన పనులు చేయకుండా బంద్ చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వం స్పందించకపోతే గ్రామాల్లో చెత్తఎత్తడం, రోడ్లు ఊడ్చడం, మురికి కాల్వలు శుభ్రం చేయడం, ఇంటింటికీ నీళ్ల సరఫరా చేయడం, వీధిలైట్లు వేయడం, పన్నులు వసూలు చేయడం, ఉపాధి హామీ పనులు చేయించడం వంటి పనులన్నీ బంద్ చేస్తామని జేఏసీ హెచ్చరిస్తుంది. ఇదే జరిగితే వర్షాలు పడుతున్నందున ఊర్లన్నీ కంపు కొట్టే ప్రమాదముంది. కార్మికుల శ్రమ విలువ ఏమిటో అప్పుడు అర్థమవుతుందని పలువురు జేఏసీ నాయకులు పేర్కొంటున్నారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, టీజీకేటీయూ, ఐఎఫ్‌టీయూ కార్మిక సంఘాలు జేఏసీగా ఏర్పడ్డాయి. ఊరూరా సమ్మెను విస్తరింపచేయడంతో పాటు పనుల్ని పూర్తిగా బంద్ చేయించేందుకు సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకునేందుకు ఉద్యోగులు, కార్మికులు సిద్దంగా ఉన్నందున సమ్మె పోరాటం ప్రభుత్వంపై వత్తిడి తెచ్చే అవకాశంలేకపోలేదు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం



నవతెలంగాణ రాయికోడ్

చిరుధాన్యాల తోటి ప్రజల ఆరోగ్యంగా ఉంటారని డిడిఎస్ సిబ్బంది మాణిక్యం అన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్నపూర్ చౌరస్తాలో సంఘం దుకాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ప్రజల సైతం పాశ్చాత్య సంస్కృతి మోజులో పడి పిజ్జా, బర్గర్, ఫాస్ట్ ఫుడ్ తినడం వల్ల మనుషులకు ఎన్నో రకాలైనటువంటి రోగాల బారిన పడుతున్నారు అని అన్నారు. ప్రజలు ఇలాంటి రోగాల బారిన పడకుండా ఉండాలంటే చిరుధాన్యాలైనటువంటి కొర్రలు, సామలు, తైదలు,అరికెలు, అండు కొర్రలు, రాగులు, ఊదలు, సుమల నూనె,పలు రకాలైనటువంటి చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వలన శరీరంలో జీవక్రియ సక్రమంగా జరిగి ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉంటారని అన్నారు. వారు ప్రారంభించిన దుకాణంలో పలు రకాలైనటువంటి చిరుధాన్యాలు లభిస్తాయని వారు తెలిపారు. పూర్వకాలంలో ప్రజలు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉండి వంద ఏళ్లకు పైగా ఎలాంటి రోగాల బారిన పడకుండా జీవించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శంకర్, సర్పంచులు బాలాజీ నర్సింలు, శంకర్, నాయకులు జ్ఞానేశ్వర్, డిడిఎస్ సిబ్బంది వినయ్ కుమార్ ,బాలయ్య ,చిన్న నర్సమ్మ, మంజుల ,విజయలక్ష్మి, ప్రసాద్, పూలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సానపెడితే భావి పౌరులుగా విద్యార్థులు ఎదుగుదల



నవ తెలంగాణ - పటాన్ చెరు

విద్యార్థులకు సాల పెడితే రేపటి భావిభారత పౌరులుగా ఎదుగుతారని ఎం డి ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ అన్నారు. పటాన్ చెరు పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీలకు గురువారం ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ కోఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ స్కూల్ బ్యాగుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతు ఎండిఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాధురి దేవేందర్ రాజ్ సహకారంతో తనయుడిగా ఎన్నో సామాజిక సేవలు చేస్తున్నట్లు చెప్పారు. నేటి సమాజంలో ఆడపిల్లలపై సమాజంతో పాటు తల్లిదండ్రులు కూడా చూపిస్తున్న చిన్న చూపును పోగొట్టితే బాలురకు ధీటుగా బాలికలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని, నేటి బాలలను కూడా విద్యార్థి దశ నుంచే ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అవరోధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎం డి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మధుసూదన్, విక్రమ్,వీరేశ్, జాన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా సుధాకర్

నవతెలంగాణ రాయపోల్



రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన తప్పెట సుధాకర్‌ను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ దుబ్బాక సీనియర్ నాయకులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఉప అధ్యక్షులుగా దయాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఇప్ప మల్లేశం, దుర్గారెడ్డి, సాజిద్, కోశాధికారిగా తూర్పు స్వామి లను నియమించినట్లు తెలిపారు. నూతన మండల అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డికి, దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి







- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

నవతెలంగాణ జగదేవపూర్

గ్రామ పంచాయతీ కార్మికులకు 11వ పీఆర్సి ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సమ్మెకు మద్దతు తెలుపుతూ మాట్లాడారు. పెరుగుతున్న నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ప్రభుత్వం ఇచ్చే వేతనాలు సరిపడక పంచాయతీ కార్మికులు ప్రతినెలా అప్పులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి కార్మికులందరికీ కనీస వేతనం అమలు చేయాలన్నారు. కార్మికులందరికీ బీమా, ప్రతినెలా సబ్బులు, నూనెలు, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు పండగ సెలవు ఇవ్వాలన్నారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకట చారి, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కనకవ్వ యాదగిరి నాయకులు నాగరాజు, మల్లేష్, మైసయ్య, రేణుక, అనిల్, సత్యం, హరికిషన్, బాబు, రవి, లచ్చవ్వ గంగవ్వ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ మిరు దొడ్డి: గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలని సిఐటియు మండల కార్యదర్శి మద్దెల అంజయ్య, గ్రామ పంచాయతీ కార్మికులు సురేందర్ అన్నారు. గురువారం మిరుదొడ్డి మండల కేంద్రంలో మొదటి రోజు సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వం గుర్తించి వారికి కనీస వేతనం రూ.26 వేల వేతనం ఇచ్చి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కారోబార్‌గా పనిచేస్తున్న వారిని పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని కోరారు. ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఎనిమిది గంటల పనిని మాత్రమే అమలు చేయాలని తెలిపారు. జీవో 51 ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు రూ.30 లక్షల సాయం చేయాలన్నారు. వినోద్ మహేష్ నర్సింలు పరశురాములు మైసయ్య రాజయ్య లక్ష్మీ దుర్గ పాల్గొన్నారు.

నవ తెలంగాణ - దౌల్తాబాద్ : మండల కేంద్రమైన మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం సఫాయి కార్మి కుల సమ్మె ప్రారంభించారు. అనంతరం సఫాయి కార్మికుల మండల అధ్యక్షుడు రాజ లింగు నాగరాజు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలన్నారు. పర్మినెంట్ చేసి పిఎఫ్. ఇ.ఎస్.ఐ. ప్రమాద బీమా అమలు చేయాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లకు అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమేషన్ ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. బ్యాగరి కిషన్, బ్యాగారి లచ్చయ్య, అలువాల రమ, దుర్గి పోచమ్మ, రవి, బోటుక రాములు మాందాపూర్ నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ ఘటనలో 17 మంది రిమాండ్

- సీపీ ఎన్.శ్వేత



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

మూడు రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో జరిగిన సంఘటన విషయంలో 8 కేసులు, 17 మందిని రిమాండ్ చేసినట్లు సీపీ ఎన్.శ్వేత వెల్లడించారు. గురువారం సీపీ విలేకరులతో మాట్లాడుతూ కేసుల పరిశోధన త్వరితగతిన చేయడానికి అధికారులను నియమించడం జరిగిందన్నారు. నిందితుల గురించి స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. కేసులలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పరిశోధన చేశామని, టెక్నాలజీ తో సీసీ కెమెరాలు ద్వారా కేసులలో ఎవిడెన్స్ సేకరించి, నిందితులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. గజ్వేల్ పట్టణంలో ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు కార్యక్రమాలు చేసుకుంటున్నారని తెలిపారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, కేసులలో ఉన్న నిందితులను ఎంతటి వారైనా వదిలిపెట్టే సమస్య లేదన్నారు. గజ్వేల్ పట్టణ పరిసర ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 500 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు కేసులలో ఉన్న 17 మంది నిందితులను గుర్తించి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించడం జరిగిందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే షికార్లు, పుకార్లు నమ్మవద్దన్నారు. వాట్సప్ ఫేస్బుక్, ట్విట్టర్‌లో పోస్ట్ చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఏసీపీ మడత రమేష్ పాల్గొన్నారు.

పాత కక్షలతో వ్యక్తి పై హత్యా యత్నం

నవతెలంగాణ దుబ్బాక రూరల్: భూ తగాదాలతో కక్షలు పెంచుకుని ఒక వ్యక్తి మరో వ్యక్తిని హత్య చేయడానికి యత్నించిన ఘటన అక్బర్‌పేట్ భూంపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. అక్బర్ పేట్ భూంపల్లి ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం... చిట్టాపూర్ గ్రామానికి చెందిన జిగిరి స్వామి(34), అదే గ్రామానికి చెందిన ఏర్రోల్ల ఎల్లయ్య(62) మధ్య భూ పంపకాల్లో వివాదాలు తలెత్తాయి. పాత కక్షలు మనసులో పెట్టుకుని జిగిరి స్వామి ట్రాక్టర్‌తో ఏర్రోల్ల ఎల్లయ్యను మంగళవారం హత్య చేయడానికి యత్నించాడు. ఎల్లయ్యకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఎల్లయ్య కోడలు కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ట్రాక్టర్‌ను సీజ్ చేశారు.

తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా భిక్షపతి



నవతెలంగాణ జోగిపేట: తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మఠం బిక్షపతిని తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. వట్టిపల్లి మండలం మరెల్లి గ్రామానికి చెందిన బిక్షపతి తెలంగాణ ఉద్యమంలో అనేక విద్యార్థి పోరాటాలు నిర్వహించారు. జైలు జీవితం అనుభవించారు. అల్లాదుర్గం మండలం వైస్ ఎంపీపీగా సేవలు అందించారు. అందోలు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో కీలక వ్యక్తిగా వ్యవహరిస్తున్నారు. 2018 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేసి ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గెలుపులో కీలక భూమిక పోషించారు. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ముఖ్య అనుచరుడిగా ఉన్నారు. రాష్ట్రంలో జాగృతి సంస్థను ఏకతాటిపైకి తీసుకురావడంలో ఎన్నలేని సేవలు అందించారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యేలు ఆయనకు కీలక పదవి ఇచ్చేందుకు ఇన్నాళ్లు భరోసా ఇస్తూ వస్తున్నారు. బిక్షపతికి రాష్ట్ర స్థాయి పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కార్మికవర్గం ఐక్యతతోనే విజయాలు

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



నవతెలంగాణ - పటాన్ చెరు

కార్మికవర్గం ఐక్యత తోనే విజయాలు సాధించగలమని మరోసారి రుజువైందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. మండలంలోని పాశమై లారం పారిశ్రామిక ప్రాంతంలో గల కిర్బీ పరిశ్రమలో బుధవారం జరిగిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించిన శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు,సిఐటియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములును శాండ్విక్ ఎంప్లాయిస్ కార్మిక సంఘం గేట్ మీటింగులో శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ కార్మికవర్గం ఐక్యంగా ఉండడంద్వారా విజయాలు సాధిం చవచ్చన్నారు. ఐక్యతకు శాండ్విక్ యూనియన్ పారిశ్రామిక ప్రాంతానికి దిక్సూచిగా గత 39 సంవత్సరాలు గా ఆదర్శంగా నిలుస్తుందన్నారు, కార్మిక సంఘాల ఐక్యతను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

లక్షలోపు రుణాలను ఏక కాలంలో మాఫీ చేయాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

ముఖ్యమంత్రి కెసిఆర్ 2018లో ప్రకటించిన లక్షలోపు రుణాలను ఏక కాలంలో మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. గురువారం సంగారెడ్డి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ గోపాల్‌రెడ్డికి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం సాగు ప్రారంభమై నెల రోజుల అవుతుందన్నారు. పంట రుణాలు రైతులకు బ్యాంకులు ఇవ్వకపోవడంతో అధిక వడ్డీకి ప్రైవేట్ వారిపై రైతులు ఆధారపడుతున్నారని అన్నారు. బ్యాంకులు కొత్త టెక్నిక్‌ను పాటించి రెన్యూవల్ చేసి రుణాలు ఇచ్చినట్లు గణాంకాలు చూపుతున్నారని అన్నారు. పాత రుణాలను తిరిగి కొత్త రుణాలుగా మార్చి బుక్ అడ్జెస్ట్‌మెంట్ చేస్తున్నారని అన్నారు. కెసిఆర్ ప్రకటించిన రుణమాఫీ పథకం అమలు కాకపోవడం వలన రైతులు బాకీలు పడిపోయారని అన్నారు. 2018లో చేసిన రుణమాఫీ ప్రకటన చేసినప్పుడు రూ.21,557 కోట్లు ఉండగా, 2023 ఫిబ్రవరి 14 నాటికి ప్రభుత్వం చెల్లించినది రూ.1,206 కోట్లు మాత్రమేనని అన్నారు. 2020-24 బడ్జెట్‌లలో రూ.6,385 కోట్లు కేటాయింపు చూపారని అన్నారు. రూ.13,966 కోట్లు ప్రభుత్వం చెల్లించాలని గుర్తు చేశారు. 4వ విడత పూర్తిగా మాఫీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అప్పుడే రైతులు రుణ భారం తగ్గుతుందని అన్నారు. రైతులు దాదాపు రూ.20 వేల కోట్లు ప్రైవేట్ రుణాలు తెచ్చుకొని వ్యవసాయం చేయడంతో పంటలు దెబ్బతిని రుణగ్రస్తులై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఏటా రాష్ట్రంలో 648 మంది రైతులు సగటున ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు ఎన్‌సిఆర్‌బి జాతీయ నివేదికలు తెలియజేస్తున్నాయని అన్నారు. మిగిలిన వారికి ఒకే విడతలో రుణమాఫీ అమలు చేయాలని కోరారు. దీనివల్ల రైతులకు కొత్తగా రుణాలు లభించే అవకాశం ఉంటుందన్నారు. వెంటనే రైతులకు పంట రుణాలు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఇవ్వాలని, అర్హత గల వారికి రుణాలు ఇవ్వడానికి ఎలాంటి అభ్యంతరం చెప్పకూడదని, బ్యాంకర్లకు ప్రభుత్వం అదేశాలిచ్చి పంట రుణాలు ఇవ్వడానికి వీలుగా ఏఈఓల ద్వారా ఏర్పాటుచేసి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె. రాజయ్య, జిల్లా నాయకులు భూషణం,రత్నం తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆదర్శప్రాయుడు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవ తెలంగాణ - పటాన్‌చెరు

సమసమాజ స్థాపనకు ఎంతో కృషి చేసిన స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం పటాన్ పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే , బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతు ప్రజలందరు బాపూజీ అని ప్రేమగా పిలుచుకునే బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సంగ్రామం తో పాటు, తదనంతరం ఏర్పడిన ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసి ఉత్తమ పరిపాలనాదక్షుడిగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు.ప్రధానంగా దేశంలోని షెడ్యూలు కులాలు, అనగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. నేటితరం యువతరానికి, ప్రజాప్రతినిధులకు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ జోగిపేట

అనగారిన వర్గాలకు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశారని జోగిపేట బాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి. నాగభూషణం అన్నారు. గురువారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా హనుమాన్ చౌరస్తా లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపప్రధానిగా నిమ్న జాతుల కోసం అనేక చట్టాలను పార్లమెంటులో అమలు చేయడం లో కీలక పాత్ర పోషించారన్నారు. ఆర్థిక, రాజకీయ సామాజిక రంగాలలో పురోగతిని సాధించడం కోసం ఎంతో కృషి చేశారన్నారు. రాబోయే తరాలకు ఆయన ఆశయాలు నాంది పలకాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డాకూర్ మాజీ సర్పంచ్ శంకరయ్య, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, నాయకులు దుర్గేష్, సాయిలు, నర్సింహ రెడ్డి, లక్ష్మయ్య, శివ చందర్, రామక్రిష్ణ తదితులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ వట్ పల్లి

మండల కేంద్రమైన వట్ పల్లిలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని దళిత సంఘాల నాయకులు గురువారము బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు శివయ్య. శ్రీను.లంబడి హక్కుల పోరాట సమితి నాయకులు సుభాష్.దాసయ్యలు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు భారత తొలి ఉప ప్రధాని సమ సమాజ స్థాపనకు కృషి చేసిన మహా మహాత్ముడు అన్నారు. అగ్రవర్ణాల అనచవేతకు అదరకుండా బెదరకుండా హట్టడుగు వర్గాల హక్కుల సాధన కోసం వేసిన అడుగు మడిమెను వెనుకకు తీసుకోకుండా పోరాడిన వ్యక్తి అన్నారు. ఆయన ఆశయాలను నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకొని ఆచరణాలలో అమలుపరచే విధంగా నడుచుకోవాలన్నారు. మండలంలో అగ్రవర్ణాల వారు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి వర్ధంతి సందర్భంగా ఒక్క నాయకుడు కూడా చిత్రపటానికి కానీ ఆయన విగ్రహానికి కానీ నివాళులు అర్పించకపోవడం ఆయన వర్ధంతిని నిర్వహించకపోవడంపై అగ్రవర్ణ నాయకుల వ్యవహార శైలిపై దళిత సంఘాల నాయకులు అసహనం వ్యక్తం చేశారు. కనీసం ఎమ్మెల్యే అయినా వట్పల్లిలోని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి నివాళులు అర్పించకపోవడం దళిత వర్గాలలో చర్చకు దారితీసింది ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ కుండరీకం. ప్రస్తుత గ్రామ ఉపసర్పంచ్ సాయిలు. సుకుమార్. రవి. అనిల్. నవీన్కుమార్. తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ రామచంద్రాపురం

రామచంద్రాపురం లోని భేల్ కంపెనీలో స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. బెల్ట్ ఆన్ షిప్ లోని జగ్జీవన్ విగ్రహానికి కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వరదరాజన్ జనరల్ మేనేజర్లు సుధీర్ బాబు, భరణిధర్ రాజా, మగేంద్ర వర్మన్, సీనియర్ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ ప్రజలకు చేసిన సేవలను వారు కొనియాడారు. భారతదేశ ఉప ప్రధాన మంత్రిగా జగ్జీవన్ రామ్ ప్రజలకు సేవ చేసిన విషయాన్ని అందరూ శ్లాఘించారు.










నవతెలంగాణ 2
సంగారెడ్డి
శుక్రవారం 7 జులై 2023



మొక్కలను పంపిణీ చేసిన తట్టు నారాయణ



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రతి ఒక్కరు మొక్కలను నాటి మొక్కలను సంరక్షిస్తే అవి మనకు సంరక్షిస్తాయని సర్పంచ్ల ఫోరం ఆధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్ అన్నారు. గురువారం హరితహారం కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ మండలంలోని ఆనెగుంట గ్రామంలో ప్రతి ఇంటికి 6 మొక్కలను గ్రామస్తులతో కలిసి పంపిణీ చేసిన నియోజకవర్గ ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు తట్టు నారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులందరు మొక్కలను మీ మీ ఇంటి ఆవరణలో నాటి వాటిని సంరక్షించాలని ఆయన కోరారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొల్ల జగన్నాథం ,మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మొయినోద్దీన్, బిఆర్ఎస్ పార్టీ మండల బిసి సెల్ ఉపాధ్యక్షులు మహేష్ ముదిరాజ్ ,మండల యువత ఉపాధ్యక్షులు గంట వెంకటి ముదిరాజ్,వార్డు మెంబర్లు పద్మమ్మ లక్ష్మన్న, లక్ష్మయ్య శ్రీనివాస్ గ్రామస్తులు, క్రిష్ణ, నింగన్న,వర్మారాములు,ఖలీల్,వెంకటి,రాములు సుభాష్ పంచాయతీ సెక్రటరీ భీంరావ్,ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్ మహిళలు తదితరులు ఉన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

నవతెలంగాణ- చేర్యాల



బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం చేర్యాల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి, కౌన్సిలర్లు చెవిటి లింగం, మంగోలు చంటి, ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీష్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు పచ్చిమడ్ల అంజనీ దేవి, ముస్త్యాల నాగేశ్వరరావు, మున్సిపల్ మేనేజర్ జె. ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి

- రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల జీవోలను తక్షణమే సవరించాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కనీస వేతనాల సలహా మండలి బోర్డు సభ్యుడు జె.మల్లికార్జున్

నవతెలంగాణ-సదాశివపేట

కేంద్ర అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని, రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల జీవోలను తక్షణమే సవరించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కనీస వేతనాల సలహా మండలి బోర్డు సభ్యుడు జె.మల్లికార్జున్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో పని చేస్తున్న కార్మికులకు 15 సంవత్సరాలుగా కనీస వేతనాలు సవరించకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతున్న పాలకవర్గాలపై పోరాటం నిర్వహించాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపైన కార్మికవర్గం మైక్యంగా ఉద్యమించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న జీపుజాత గురువారం సదాశివపేట ప్రాంతానికి చేరుకుంది. ఎంఆర్ఎఫ్ పరిశ్రమ ఎదుట సభ నిర్వహించారు. ఈ



సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన ధరలకు అనుగుణంగా చట్టబద్ధంగా ప్రభుత్వం వేతనాలు సవరించాలన్నారు. 2014 సంవత్సరంలో కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా టీఆర్ఎస్ ప్రభుత్వం వేతనాలు సవరించకుండా అన్యాయం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి పెట్టుబడుదాలకు అనుకూలంగా తయారు చేస్తోందన్నారు. స్థానిక పరిశ్రమల్లో బీహార్, ఒరిస్సా, బెంగాల్, ఛత్తీస్గఢ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల నుండి కార్మికుల తెచ్చి పని చేయించుకుంటున్నారని అన్నారు. వీళ్లకు చాలీచాలని వేతనాలు ఇస్తున్నారని తెలిపారు. ఈఎస్ఐ, పిఎఫ్ సెలవులు బోనస్ గ్రావిటీ ఇతర చట్టబద్ధమైన సౌకర్యాలు సరిగ్గా అమలు కావడం లేదన్నారు. పన్నెండు గంటలు పని చేయించుకొని కార్మికులను శ్రమదోపిడీకి గురి చేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్ట్



కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు పెంచాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పాలకవర్గాలు పూర్తిగా విఫలమయ్యాయని తెలిపారు. కార్మికులను చైతన్యవంతం చేయడానికి జీపుజాత నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వీర మల్లేశం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ CITU నాయకులు నీల మల్లేశం, శ్రీనివాస్, మోహన్, రాజు, కృష్ణమూర్తి, విజయవీర్ ,అశోక్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-జహీరాబాద్

పెట్టుబడిదారుల కలుసన్నుల్లో కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వం కార్మికుల చట్టాలను కాలరాస్తూ వారి జీవితాలతో ఆడుకుంటుందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ అన్నారు. గురువారం జహీరాబాద్‌కు జీపుజాత చేరుకుంది. మహీంద్రా వద్ద సీఐటీయూ నాయకులు కార్మికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది మంది కార్మికులను కాదని కొంత మంది పెట్టుబడిదారుల పక్షాన ఉంటున్నాయని తెలిపారు. కార్మికులకు అన్యాయం చేస్తున్నాయన్నారు. కనీస వేతనాలను సవరించకుండా పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో తక్షణమే 73 రకాల కనీస వేతనాలను సవరించి రూ.26 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 1948 కనీస వేతనాల చట్టం ప్రకారం ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జీతాలు పెంచాలని ఉన్నా కనీసం పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులకు వేతనాలు పెంచకుంటే వచ్చే ఎన్నికల్లో కార్మికుల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్నారు. ప్రమాదాలు సంభవించి పరిశ్రమల్లో కార్మికులు మృతి చెదితే వారి కుటుంబాలను ఈ నష్టపరిహారం ఇప్పించేందుకు చేయాల్సినటువంటి పోరాటాలకు సైతం నిబంధనలను తీసుకురావడం ఈ కేంద్ర ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్, జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం, క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్, మహీంద్రా,పిరామిల్,రాక్ వూల్ , మహీంద్రా ట్రాక్టర్స్ సీఐటీయూ యూనియన్ ల ప్రధాన కార్యదర్శులు రాజిరెడ్డి, నర్సయ్య, నారాయణ, వంశీ, నాయకులు మసి, మహేష్, రాజు, శివరామరావ్, గణేష్, మానిక్ రెడ్డి, నరేష్, సూరి, శ్రీధర్, విజయ్ పాల్గొన్నారు.

ఉన్నత చదువుల కోసం పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- కొండాపూర్

మండలంలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన కళ్లెంల సమ్మయ్య కుమార్తె హైదరాబాదులోని సెంట్‌మేరీస్ ఇంజనీరింగ్ కాలేజీలో రెండో సంవత్సరం చదువుతోంది. ఆమె ఉన్నత చదువుల కోసం ఆత్మకూర్ నాగేష్ ఫౌండేషన్ చైర్మన్ నాగేష్ గురువారం ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో మండల బిఆర్ ఎస్ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు శ్రీకర్ రెడ్డి, పట్నం మురళి, బక్కప్ప, సాయి నరేష్ పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే మాణిక్ రావు

నవతెలంగాణ-జహీరాబాద్



బాబు జగ్జీవన్ రావ్ ఆశయ సాధనకు తన వంతు కృషి చేస్తున్నానని, అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. గురువారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు జహీరాబాద్ పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడిత వర్గాల కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగజీవన్ రామ్ కృషి చేశారన్నారు.ఆయన చూపిన బాటలోనే మనమందరం కూడా నడిచి పేదవారి ఆకలి తీర్చడం కోసం, బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం పనిచేయడమే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పెంట రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోహివుద్దీన్, నాయకులు రాజేందర్, రామచందర్, రత్నం, ఇజ్రాయేల్ బాబీ, వరాలు, సామెల్, ఆనంద్, సంజీవ్, మోసెస్, బండి మోహన్, లక్ష్మయ్య, రమేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళి



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

కుల రహిత సమాజం కోసం జీవితాంతం కృషి చేసిన బడుగు బలహీన వర్గాల నేత డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని బీఆర్ఎస్ యువత నాయకుడు ప్రవీణ్ రెడ్డి అన్నారు. గురువారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక యువకులు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా యువత నాయకులు ప్రవీణ్ రెడ్డి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ కేవలం దళితుల కోసమే కాకుండా అన్ని వర్గాల వారి అభ్యున్నతి గురించి ఆలోచించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ యువత నాయకులు రవితేజ, నారాయణ, ఆరిఫ్, మణీష్, రామకృష్ణ, శ్రీనివాస్, హసన్, తదితరులు పాల్గొన్నారు.

రోజు కూలి రూ.600 ఇవ్వాలి



నవతెలంగాణ- కొండాపూర్

కనీస వేతన చట్టాన్ని సవరించి పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కూలీలకు రోజు కూలి రూ.600 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. మండలంలోని కుతుబ్‌షాహిపేట్ గ్రామంలో వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టం కరపత్రాన్ని గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచాల్సిన కూలిని 12 సంవత్సరాలైనా పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు కనీస వేతనం వెంటనే పెంచకుంటే పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వెంకటేశం, యేసయ్య, రత్నయ్య, అమృత, లక్ష్మీ, ఈశ్వరమ్మ, శేరిఫబీ, కృష్ణ, ఎల్లమ్మ, బాబా పాల్గొన్నారు.

బొల్లారం కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా జైపాల్ రెడ్డి



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

బొల్లారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా పుల్లగూర్ల జైపాల్ రెడ్డి నియమితులయ్యారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి, పటా న్చెరు నియోజకవర్గం ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ నియామక పత్రం అందజేశారని జైపాల్ రెడ్డి తెలిపారు. వారందరికీ నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. వాళ్ల నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ అభివృద్ధికి పనిచేస్తానని ఆయన తెలిపారు.

చింతా ప్రభాకర్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మున్సిపాలిటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సుజాత గురువారం సంగారెడ్డి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర చేనేత జౌళి అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సంగారెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు సూచించారు. కార్యక్రమంలో డిఈ ఇంతియాజ్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభూ గౌడ్ ,పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు,మాజీ జెడ్పీటీసీ మనోహర్ గౌడ్,విష్ణు, ప్రభూ గౌడ్, సమీ,శ్రావణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కెటిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే మాణిక్‌రావు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని మంత్రి కేటీఆర్‌ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మెల్యే మాణిక్ రావు తెలిపారు. గురువారం తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును ప్రగతి భవన్‌లో జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్‌రావు మర్యాదపూ ర్వకంగా కలిశారు. జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రి కేటీఆర్‌ను కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కేటీఆర్ జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, మంత్రి హరీష్ రావు తో మాట్లాడి నిధులు త్వరగా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్ ఈనెల 10వ తేదీన టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించిన అనంతరం జహీరాబాద్ బిఆర్ఎస్‌లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి.

పంచాయతీ కార్మికుల సమ్మె సైరన్

- గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి
- మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు

నవతెలంగాణ-కంది

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు డిమాండ్ చేశారు. గురువారం కంది మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.సాయిలు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు అనేక సంవత్సరాలు నుంచి పనిచేస్తున్నా చట్టపరమైన సౌకర్యాలకు నోచుకోవడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. కలెక్టర్లు, కారోబార్లను, కంప్యూటర్ ఆపరేటర్లను సహాయ కార్యదర్శిగా గుర్తించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కారోబర్ ,బిల్ కలెక్టర్, గ్రామపంచాయతీ కార్మికుల నాయకులు మల్లేష్, సత్యం, నాగరాజు, కుమార్,పెంటయ్య, ప్రభుగౌడ్, లక్ష్మి, సుదర్శన్ పాల్గొన్నారు



నవతెలంగాణ- సదాశివపేట

గ్రామపంచాయతీ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఈఎస్ఐ పీఎఫ్ చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని, ప్రమాద బీమా రూ.10 లక్షలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సదాశివపేట మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు ఎంపీడీవో ఆఫీస్ ఎదుట గురువారం సమ్మె చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు దశరథ్ గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు బుచ్చయ్య రామచందర్ నగేష్ మాణిక్యం రాధాకృష్ణ రాజయ్య రాజేందర్ రాములు సంజీవ్ భాస్కర్ గౌస్ ముస్తఫా రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఝరాసంగం





గ్రామాలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ఝరాసంగం మండలంలోని 33 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 78 కార్మికులు రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు సమ్మెను చేపట్టారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు, అనంతరం మండల అభివృద్ధి అధికారి సుజాతకు వినతి పత్రం అందజేశారు, అనంతరం రిలే దీక్షలు ప్రారంభించారు. జీవో ఎంఎస్ నెంబర్ 60 ప్రకారం వేతనాలను వర్తింపజేయాలని, జీవో 51 ను సవరించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాగా వీరికి సిఐటియు మండల కార్యదర్శి చంద్రన్న మద్దతు పలికారు.గ్రామ పంచాయతీ సిబ్బంది, సంగన్న, గైబన్న, విజయ్, సుధీర్, లక్ష్మి, దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.3.13 కోట్లతో మూడు గ్రామాల్లో అభివృద్ధి పనులు

- అంగన్వాడీ భవనం, సీసీరోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే జి.మహిపాల్‌రెడ్డి

నవతెలంగాణ - గుమ్మడిదల

రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.3.13 కోట్లతో గుమ్మడిదల, నాగిరెడ్డిగూడెం, దోమడుగు గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. నాగిరెడ్డి గూడెం గ్రామంలో అంగన్వాడీ భవనం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ప్రారంభించారు. రైతులకు 50 శాతం రాయితీపై వ్యవసాయ పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి చేసిన వారినే ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి కుమార్ గౌడ్, ఎంపీడీవో చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్ రావు, ఎంపిటిసిలు చిదు పద్మ కొండల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు చిమ్ముల



నరసింహారెడ్డి, గడ్డం హనుమంత్ రెడ్డి, ఉప సర్పంచ్ డాకురి మొగులయ్య, గడ్డం బాసిరెడ్డి, అంగన్వాడి సిడిపిఓ చంద్రకళ, సూపర్వైజర్ కవిత, అంగన్వాడీ టీచర్స్, పంచాయతీ కార్యదర్శులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ ఇందేల సురేందర్ రెడ్డి, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, తుపాకుల రాజు, దర్గా బిక్షపతి, చిమ్ముల దేవేందర్ రెడ్డి,పి సంజీవరెడ్డి,పి శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్, బి నరహరి, పొన్నబోయిన్న వేణు, డి కుమార్, ఆంజనేయులు యాదవ్, ఎండి ఫయాజ్ షరీఫ్,





బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ హుస్సేన్, బి శ్రీనివాస్ నరేందర్, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కల్ప గురి బీరప్ప, ఏతవోలు చందర్, అస్మిత పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించాలి

- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

నవతెలంగాణ-పుల్కల్

మారుమూల గ్రామాల ప్రజలకు తక్కువ ఖర్చులతో మెరుగైన వైద్యం అందించాలని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు గురువారం నాడు పుల్కల్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మ హాస్పిటల్ ను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రజలు మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి హైదరాబాద్ జహీరాబాద్ తదితర దూర పట్టణాలకు వెళ్లకుండా నేరుగా పుల్కల్ మండల కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు తక్కువ ఖర్చుతో అన్ని రకాల రోగాలకు అన్ని రకాల టెస్టులు చేసే విధంగా మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు నూతనంగా ప్రారంభించిన అమ్మ ఆసుపత్రి నీ చుట్టుపక్క ల గ్రామ ల ప్రజలు ఇట్టి ఆసుపత్రిలో తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం చేయించుకోవాలని ఆయన అన్నారు అంతేకాకుండా ఈ ఆసుపత్రి సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారన్నారు ఇట్టి ఆసుపత్రిలో అంబులెన్స్ సౌకర్యం కూడా కల్పించడం హర్షించదగ్గ విషయం అన్నారు ఒకవేళ ప్రజల నుండి టెస్టుల పేరుతో అధిక డబ్బులు వసూలు చేసినట్లు తెలిస్తే అట్టి ఆసుపత్రి అనుమతిని రద్దు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ యం చెన్నయ్య డాక్టర్ మానస రెడ్డి డాక్టర్ నవీన్ ఎంబీబీఎస్ డాక్టర్ సునీత ఎంబిబిఎస్ పుల్కల్ మండల అధ్యక్షురాలు చైతన్య విజయ భాస్కర్ రెడ్డి. బి



ఆర్ఎస్ పార్టీ పుల్కల్ మండల అధ్యక్షులు మాచర్ల విజయ్ కుమార్ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు నరసింహారెడ్డి పుల్కల్ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి సహకార సంఘం డైరెక్టర్ మహేష్ బాబు సి డి సి డైరెక్టర్ జైపాల్ నాయక్ పుల్కల్ గ్రామ అధ్యక్షులు లోకేష్ రాజారాం దుర్గయ్య ఇస్మాయిల్ బాలు ఆయా గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు

మంత్రిని కలిసిన టీపీసీసీ నాయకులు వై నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన టీపీసీసీ నాయకులు వై నరోత్తం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుతో భేటీ అవ్వడంతో చర్చనీయాంశంగా మారింది. గురువారం మంత్రి హరీష్‌రావుతో పాటు పార్టీలోని పలు సీనియర్ నాయకులను , ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్‌లను కలిశారు. గతంలో మంత్రి హరీష్‌రావు, టిఆర్ఎస్ నాయకులు నరోత్తంను పార్టీలోకి ఆహ్వానించారు. తాను ఏ పార్టీలో చేరబోనని నాడు ప్రకటించారు. మాజీ మంత్రి గీతారెడ్డి రెండోసారి గెలుపు కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిది. జహీరాబాద్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు అయిన సంవత్సరం నరోత్తం పై గీతారెడ్డి అతి స్వల్ప మెజారిటీతో గెలిచిన విషయం తెలిసిందే. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ కార్యక్రమాలను కొనసాగిస్తున్న నరోత్తం టీఆర్ఎస్ నాయకులను కలవడంతో చర్చనీయాంశంగా మారింది. నరోత్తం టీఆర్ఎస్లో చేరుతారా లేదా అన్నది వేచి చూడాలి. అధిష్టానంతో హామీ కుదిరితేనే బీఆర్ఎస్ పార్టీలో చేరుతారన్న సంకేతాలు వినిపిస్తున్నాయి.



కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు షాకి వస్తాద్ కుమారుడి వివాహ విందుకు ఆహ్వానించేందుకు మాత్రమే వెళ్లారని కార్యకర్తలు అంటున్నారు.

వెంకటకాజా దర్గా ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-వట్ పల్లి

మండల కేంద్రమైన వట్‌పల్లిలోని ఆశ్రమంలో వెంకట కాజా జయంతి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేశం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాయిపల్లి వట్ పల్లి బ్రాహ్మణపల్లి చౌరస్తా నుండి సింగూర్ ఆత్మకూర్ సదాశివపేట వరకు, నారాయణఖేడ్ రాయిపల్లి వట్‌పల్లి అల్లాదుర్గం ఐబి వరకు, రాయికోడ్ కప్పాడు కంకోల్ మీదుగా బస్సులు నడపాలని డీఎంను ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆయన వెంట ఆర్టీసీ అధికారులు బి ఆర్ ఎస్ నాయకులు



తదితరులు పాల్గొన్నారు.

జోగిపేటలో బోనాల ఉత్సవాలు

- ప్రత్యేక పూజలు చేసిన కౌన్సిలర్ నాగరాజు

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట పట్టణంలోని 12 వ వార్డు లో గురువారం ఆషాడమాస బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అవార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాల ఊరేగింపును ప్రారంభించారు. కాలనీకి చెందిన మహిళలు బోనాలతో పెద్ద ఎత్తున ముందుకు కదిలారు. పోతురాజుల నృత్యాలు, శివసత్తుల నృత్యాలు, డోలు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా బోనాలను ఊరేగించారు. 12వ వార్డు కాలనీ నుంచి ప్రారంభమైన బోనాల ఊరేగింపు క్లాక్ టవర్, గౌని చౌరస్తా, పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పోచమ్మ తల్లికి బోనాల ఊరేగింపు ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నాగరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. కాలనీ ప్రజలను అమ్మవారు ఆయురారోగ్యాలతో చల్లగా దీవించాలని కోరుకుంటున్నాను ఆయన తెలిపారు. బోనాల ఉత్సవాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. వార్డు ప్రజలు కౌన్సిలర్ నాగరాజును శాలువాతో ఘనంగా సన్మానించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

బొల్లారం మున్సిపాలిటీలో గల బీరప్పబస్తీలో నివాసముండే శ్రీకాకుళం వాసి అప్పల రాజు (60) అనారోగ్యంతో మృతి చెందారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న బి.ఆర్.టి.యు రాష్ట్ర నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి వి.వి.ఆర్ ఫౌండేషన్ ద్వారా అంత్యక్రియల కోసం వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ప్రవీణ్‌రెడ్డి, ఆటో యూనియన్ నాయకులు లక్ష్మీనారాయణ, నాగిరెడ్డి, సురేష్, రుషి, పద్మ పాల్గొన్నారు.


మాంసం ఎగుమతి కోసమే గొర్రెల పంపిణీ

- ఎమ్మెల్యే మాణిక్ రావు



నవతెలంగాణ - ఝరాసంగం

మాంసం ఎగుమతి కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలకు గొర్రెలను పంపిణీ చేస్తోందని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని జహీరాబాద్ ఎమ్మెల్యే మనిక్ రావు అన్నారు. గురువారం బర్దిపూర్, కుప్పానగర్, గుంత మర్పల్లి గ్రామాలలో ఎస్ డి ఎఫ్ నిధుల కింద మంజూరైన రూ. 60 లక్షలతో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు, కక్కెర వాడ గ్రామంలో గొల్ల కురుమలకు మంజూరైన 16 యూనిట్ల గొర్రెలను స్థానిక నాయకులతో కలిసి గొల్ల కురుమలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రాచయ్య స్వామి, మండల సర్పంచ్ల పురం అధ్యక్షులు జగదీశ్వర్, ఎంపీటీసీలు విజయేందర్ రెడ్డి, రజనీ ప్రియా సంతోష్ పాటిల్, సర్పంచులు శివలక్ష్మి కృష్ణ, లక్ష్మీ బాయ్, పి మోహన్ రెడ్డి, డి, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ-హవేలీ ఘనపూర్

హవేళిఘనాపూర్ మండలం బూర్గుపల్లి గ్రామంలో నూతనంగా రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న పల్లె దావఖాన, రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ భవనాల నిర్మాణ పనులకు గురువారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మెదక్ ఆత్మ కమిటీ చైర్మన్ అంజ గౌడ్, పంచాయతీరాజ్ డిఇ పాండురంగ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు. శ్రీనివాస్ రెడ్డి, మండలం రైతుబంధు అధ్యక్షులు కిష్టయ్య, సర్పంచ్ యామి రెడ్డి, ఎంపీటీసీలు అర్చన శ్రీనివాస్, శ్రీహరి, మెదక్ మార్కెట్ డైరెక్టర్ సాప. సాయిలు, పి ఆర్ ఏఈ సల్మాన్, ఎంపీడీవో లు శ్రీరామ్,ప్రశాంత్, నాయకులు బాలరాజు సతీష్ రావు, మేకల. సాయిలు,సిద్ధి రెడ్డి, బిక్షపతి రెడ్డి, నార్ల. సాయిలు,శ్రీనివాస్,,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గౌతజిగూడలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



నవ తెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో గురువారం స్వాతంత్ర సమరయోధుడు ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు మనోహరాబాద్ మండలం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్ గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగుడ లో స్వాతంత్ర్య సమర యోధుడు మాజీ భారత ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రాం వర్ధంతి సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ ల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పంచమి రేణు కుమార్‌ల ఆధ్వర్యంలో పూలమల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నందిని వార్డు సభ్యులు ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్ సీనియర్ మేట్ నాగమణి నాయకులు ఆంజనేయులు,ముత్యాలు, బాబు,తదితరులు పాల్గొన్నారు.

ఇసుక వ్యాపారులకు నోటీసులు

చర్యలు తీసుకోవాలని జేసీ ఆదేశాలు

స్పందన

నవతెలంగాణ-రామాయంపేట

"ఆగని ఇసుక దందా" అనే శీర్షికన నవ తెలంగాణలో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. గురువారం రెవెన్యూ అధికారులు ఆర్ఐ రాజు ఆధ్వర్యంలో అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక వ్యాపారం చేస్తున్న యజమానులకు నోటీసులు జారీ చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేసినట్లు తహశీల్దార్ మన్నన్ తెలిపారు. జెసి ఆదేశాల మేరకు చట్టపరంగా ఇసుక వ్యాపారులపై తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక వ్యాపారం చేయడం చట్టపరంగా నేరమని ఆయన తెలిపారు.

చిప్పల్‌తుర్తిలో ఎట్టకేలకు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

ఊపిరి పీల్చుకున్న అధికారులు గ్రామస్తులు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధి లోని చిప్పల్‌తుర్తి గ్రామంలో ఎట్టకేలకు గురువారం అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. చిప్పల్ తుర్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం స్థల విషయంలో గత కొన్ని నెలలుగా బీసీల, దళితుల మధ్య విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 14న అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని దళితులు చూడగా అదే గ్రామానికి చెందిన బీసీ కులస్తులతోపాటు ఇతర కులస్తులు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరగగా ఈ విషయమై సిఐ షేక్ లాల్ మదర్ ఇరు వర్గాలకు నచ్చజెప్పి శాంతింపచేశారు. అప్పటి నుంచి ఈ విషయమై సీఐ షేక్ లాల్ మదర్ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎట్టకేలకు ఇరు వర్గాలకు నచ్చజెప్పి గురువారం ఆయన ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరింపజేశారు. దీంతో ఇరు వర్గాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన అధికారులకు చిప్పల్ తుర్తి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్యామల లక్ష్మణ్ గౌడ్, దళిత సంఘాల నాయకులు ఎల్లయ్య, రాజయ్య, శ్రీనివాస్, శ్రీ పాల్, తదితరులు ఉన్నారు.

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు



నవతెలంగాణ-మెదక్ రూరల్

మెదక్ మండల పరిధిలోని మల్క్యాపూర్ తండాలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి గురువారం పర్యటించారు మల్క్యాపూర్ తాండాలో 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ భవనానికి, మల్క్యాపూర్ నుండి స్కూల్ తండా కు వెళ్లే దారిలో 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న బ్రిడ్జ్ పనులకు కు పూజ చేశారు, 12 లక్షల వ్యయంతో నిర్మించిన వైకుంఠ దామం, 20 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే .పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు అండా నిలుస్తుండన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు లావణ్య రెడ్డి, మెదక్ ఆత్మ కమిటీ చైర్మన్ అంజ గౌడ్, పంచాయతీరాజ్ డిఇ పాండురంగ రెడ్డి, హవేళిఘనాపూర్ మండల పార్టీ అధ్యక్షులు. శ్రీనివాస్ రెడ్డి, మెదక్ మండలం రైతుబంధు అధ్యక్షులు కిష్టయ్య, సర్పంచులు. గ్రామస్తులు పాల్గొన్నారు.


మొక్కలను పంపిణీ చేసిన అధికారులు



నవతెలంగాణ-నిజాంపేట్

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గురువారం గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. పారిశుద్ధ్య పనులపై వర్షాకాల సమయంలో మొక్కలు నాటాలని, వీధులలో మురికి నీరు నిలువ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చర్చించడం జరిగింది అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో మండల ఇన్చార్జి ఎంపీడీవో రాజేందర్ ,ఎంపీపీ సిద్ధరాములు ,చేతుల మీదుగా గ్రామస్తులకు పూల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంగ కవిత రాజ్, ఉపసర్పంచ్ తీగల జ్యోతి, కార్యదర్శి మమత, వార్డు సభ్యులు మంజుల నవనీత నర్సింహులు కారోబర్ శ్రీనివాస్ రెడ్డి, దువాసి సంజీవ్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, ప్రజలు కూలీలు పాల్గొన్నారు

హరితహారం విజయవంతం చేయాలి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

గ్రామాలలో హరితహారం కార్యక్ర మాన్ని ప్రజాప్రతినిధులు అధికారులు అందరూ కలిసి విజయవంతం చేయా లని ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. హరితహారం పథకం ద్వారా ప్రతి గ్రామంలో ఎక్కువ శాతం మొక్కలు నాటాలని వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విఠల్ రెడ్డి ఉపాధి హామీ ఏపీవో సుధాకర్ పంచాయతీ కార్యదర్శులు. ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ అంటేనే అవినీతి పార్టీ

9 ఏళ్ల కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి
ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతి పార్టీ అని, స్కాంలకు నెలవైన పార్టీ స్కీంలలో దోచుకున్న పార్టీ కాంగ్రెస్ అని అలాంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. గురువారం తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో పెద్ద ఎత్తున యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి 13 రివర్లను నింపుకుంటున్నామని కాళేశ్వరం వల్ల పెద్ద ఎత్తున ఉపయోగం జరిగిందన్నారు. కాళేశ్వరం 80,000 కోట్లతో నిర్మాణం చేపడితే కాంగ్రెస్ ఒకవైపు లక్ష కోట్ల అవినీతి జరిగిందని అబద్ధపు ప్రచారాలు చేస్తుందన్నారు 80 వేల కోట్ల తో నిర్మాణం చేపడితే లక్ష కోట్ల అవినీతి ఎలా జరిగిందని ఆయన ప్రశ్నించారు. అవినీతి అంటేనే కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ అంటేనే స్కామ్‌లు, స్కీములలో దోచుకుంది కాంగ్రెస్ పార్టీ అని ఆయన ఎద్దేవా చేశారు. అలాగే బిజెపి పార్టీ కూడా తెలంగాణకు చేసిందేమీ లేదని, ఇస్తామన్న హామీలను కూడా నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో యువత పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సతీష్ చారి సత్యనారాయణ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పి ఆంజనేయులు గౌడ్ తోపాటు కౌన్సిలర్లు నాయకులు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సమస్యల పరిష్కారానికి సమ్మె
- పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం,, కదారి నాగరాజు, కార్యదర్శి బసవరాజు
















నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గురువారం గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ముందు కూర్చుని సమ్మెను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి హాజరై సమ్మెను ప్రారంభించి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులు గ్రామపంచాయతీ కార్మికుల శ్రమ ఫలితంగా తీసుకుంటూ పంచాయతీ కార్మికుల సమస్యలను మాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. జిల్లాలో 469 గ్రామపంచాయతీలలో సుమారుగా వెయ్యి మందికి పైగా గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. ఏళ్ల తరబడి పని చేస్తున్నప్పటికీ పంచాయతీ సిబ్బంది పర్మినెంట్ పనికి గుర్తింపు, పని ప్రాదికన కనీస వేతనాలు, ఈఎస్ఐ పీఎఫ్ ప్రమాద బీమా లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలని పీఆర్సీలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి రూ.19 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడిచినా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో మరణించిన గ్రామపంచాయతీ సిబ్బంది కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. ఎనిమిది గంటల పని దినం వారాంతపు సెలవులు పండుగ సెలవులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వానికి 17 డిమాండ్లతో సమ్మె నోటీసు అందించామన్నారు. ఈ డిమాండ్లను జూలై ఐదో తేదీలోపు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా 50 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు పోవడానికి సన్నద్ధం కావాలని కోరారు. కార్మికుల హక్కులను సాధించేంత వరకు ఈ సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ సమ్మెకు తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుడాల రవీంద్ర ప్రసాద్ మద్దతు తెలిపారు. మండల కార్యదర్శి శేఖర్, స్వామి, మల్లమ్మ ,శంకరయ్య ,రమేష్, నర్సింలు, వరమ్మ, సురేష్ ,రాములు ,యాదగిరి ,సాయిలు, సత్తెమ్మ, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికుల పాల్గొన్నారు

నవ తెలంగాణ-నర్సాపూర్

గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి అన్నారు అన్నారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెలో భాగంగా శివంపేట ఎంపీడీఓ కార్యాలయం వద్ద సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా గ్రామాలు మన రాష్ట్రంలో ఉన్నాయని గొప్పలు చెప్తున్న పల్లెలు అందంగా కనిపించేలా కష్టపడుతున్న కార్మికులను మాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఆదివారం, పండగ సెలవులు, జాతీయ ఆర్జిత సెలవులుదినలు వర్తిపచేయాలి, అన్ని కార్మిక చట్టాల వర్తిపచేయాలి లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న సమ్మె ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు ఉన్నారు.

నర్సాపూర్‌లో...

గ్రామ పంచయతీలో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె లో భాగంగా నర్సాపూర్ ఎంపీడీఓ కార్యాలయం వద్ద టెంట్ వేసి సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా కడారి నాగరాజు మాట్లాడుతూ. పంచాయతీ కార్మికులు ఉదయం నుంచి సాయంత్రం వరకు కష్టపడుతున్నా సరైన వేతనాలు లేక సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని కార్మిక చట్టాలను వర్తింపచేయాలని, లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న సమ్మె ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు మహేష్, చెంద్రయ్య కృష్ణ, మహిపల్, సంజీవ, వెంకటయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేసి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మె నిర్వహించడం జరిగిందని అందులో భాగంగా గురువారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మండల వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి నిరవధిక సమ్మె కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం మాట్లాడారు గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించి వేతనాలు ఇవ్వాలన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గ ప్రసాద్ పాండు మల్లయ్య యాదయ్య పెంటయ్య రాజయ్య షేకులు ఎల్లం నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - నార్సింగి

పంచాయితీ కార్మికులు తమ సమస్యలను, డిమాండ్లను తీర్చాలని లేని పక్షంలో నిరవధిక సమ్మె చేస్తామని ప్రభుత్వానికి సమ్మె నోటీసులు ఇచ్చినా ఎలాంటి స్పందన రాక పోవడంతో సమ్మె బాట పట్టారు. నార్సింగి మండల కేంద్రంలో పంచాయితీ కార్మికులు విధులను బహిష్కరించి తమ నిరసన తెలుపుతూ సమ్మె చేశారు. ఈ సమ్మె కార్యక్రమానికి సీఐటీయూ నాయకులు మల్లేశం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత 20-30 సంవత్సరాలు నుంచి పనిచేస్తున్నా గాని పంచాయితీ కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పనికి గుర్తింపు, ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా లాంటి ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. పంచాయతీ కార్మికులందరికి పెర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మల్టీపర్పస్ కార్మిక విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలో వివిధ పనులకు కార్మికులను నియమించాలన్నారు. డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మె వీడమన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి, ఎళ్ళం, ప్రభు, లక్ష్మి, లక్ష్మయ్య, రాజు, నాగరాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు సంఘం అధ్యక్షులు ప్రవీణ్ ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ సిబ్బందిని అందరిని పర్మినెంట్ చేసి వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా గ్రాట్యూటీ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఊరెళ్ళి , పోచమ్మ, ఎల్లయ్య, జమున, తిరుమలి, రాజవ్వ, ఏసు ఇందిరా నరసవ్వ శ్యామల, కిషన్ ,బత్తుల రాములు, మల్లేశం, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ- కొల్చారం

చాలీచాలని వేతనాలతో.. అర్ధాకలితో అలమటిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు గురువారం సమ్మెకు దిగారు. మండల కేంద్రం కొల్చారంలో స్థానిక బస్టాండ్ ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు సమ్మె నిర్వహించారు. సమ్మెలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐటీయూ నాయకురాలు నర్సమ్మ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. దాదాపు 30 ఏళ్ల నుంచి పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం గుర్తించకపోవడం దురదృష్టకరమన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో కారోబార్లు, బిల్‌కలెక్టర్లు, ఎలక్ట్రీషియన్లు, పంపు ఆపరేటర్లు, పారిశుద్ధ్య ట్రాక్టర్ డ్రైవర్లు, స్వీపర్లు, స్కావెంజర్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ ఎలా తీరుతుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా తమను రెగ్యులర్ చేసి కనీస వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే అర్హత కలిగిన వారిని పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు.

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

పెద్దశంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు గురువారం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని. కనీస వేతనం 19500 పెంచాలని, అర్హులైన వారికి ఆయా పోస్టుల్లో నియమించాలని, తమకు ఈఎస్ఐ పిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పల్లెబోయిన రాములు, దాసు,. సంగయ్య చాకలి రాములు వెంకయ్య లూల్య ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు అన్నారు. గురువారం ఎంపీపీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీలలో వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న వారికి కనీస వేతనం అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైతుందన్నారు. ఏళ్ల తరబడి వెట్టి చేస్తున్నప్పటికిని వీరిని గుర్తించకపోవడం విచారకరమన్నారు. మల్టీపర్పస్ పని విధానాన్ని, రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెంటయ్య, నాయకులు సదానంద , మల్లేశం, సత్యమ్మ, సాయిలు, ఉన్నారు.

ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలి

- జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్



నవ తెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ జిల్లాలో 16 జూనియర్ కళాశాలలు ఉండగా సబ్జెక్టు చెప్పే అధ్యాపకులు లేక పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించడంలో జిల్లా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు జగన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలలు పరిష్కరించాలని మెదక్ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో సాయిరాంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కళాశాలల లో మధ్యాహ్నం భోజనం అమలు చేస్తామని చెప్పి ఎక్కడ కూడా అమలు చేయడం లేదన్నారు. ఉదయం భోజనం తినకుండా వచ్చి కాలేజ్‌లో వస్తులు ఉంటున్నారని, బిస్కెట్స్‌తో సాయంత్రం వరకు సరిపెట్టుకుంటున్నారన్నారు. అలాగే జూనియర్ కళాశాలలలో లెక్చరర్ లేక విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని, ఐదు మండలాలలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని జూనియర్ కళాశాలలో లెక్చరర్స్ పోస్టుల సమస్యలు తీర్చాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్, సభ్యులు నవీన్, వినోద్, గణేష్, ప్రభాకర్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అందని పౌష్టికాహారం

- మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి
- చిన్న వర్షానికి బురద మాయంగా మారుతున్న మైదానం
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జగన్



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్లో పై కప్పులు రిపేరింగ్‌లో ఉండడం వల్ల చిన్నపాటి వర్షానికి తినే అన్నం ప్లేట్లలో వర్షపు నీరు పడుతుందని, భోజనం మైదానంలో బురదగా ఉండటంవల్ల విద్యార్థినులు జారి కింద పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జగన్ అన్నారు. ఈ మేరకు హవేలీ ఘనపూర్ మండల తహసీల్దార్ నవీన్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయమై జగన్ మాట్లాడుతూ గర్ల్స్ హాస్టల్‌లో చిన్నపాటి వర్షానికి పాఠశాల మైదానంలో బురద మాయంగా అవుతుందని, అధికారులు వెంటనే మట్టి పోయించాలన్నారు. భోజన గదిలో రేకులు పాడవడం వల్ల తినే ప్లేట్లలో వర్షపు నీరు పడడం వల్ల కొంతమంది విద్యార్థులు ఎక్కడ తినాలో తెలియక ఇబ్బంది పడుతున్నారన్నారు. పాఠశాలలో కిటికీలు లేకపోవడం వల్ల దోమలు ఈగలు వస్తున్నాయన్నారు. విద్యార్థులకు భోజనంలో పెట్టె రసంలో ఎలాంటి ఐటమ్స్ వేయకుండా ఎక్కువ నీళ్లతో వడ్డిస్తున్నారన్నారు. వైపిఆర్ కాలేజ్ ముందు బురద మాయంగా మారడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారని, హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఏడుపాయల హుండీ ఆదాయం రూ.35.25 లక్షలు



నవతెలంగాణ-పాపన్నపేట

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గా భవాని మాత ఆలయ హుండీ ఆదాయం రూ.35,24,402లు వచ్చినట్లు ఆలయ ఈవో సారా శ్రీనివాస్ వెల్లడించారు. హుండీ లెక్కింపు కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ సూపరిండెంట్ శివరాజ్, ఇన్స్పెక్టర్ రంగారావు, హాజరు కాగా మంగళవారం గోకుల్ షెడ్‌లో శ్రీ భ్రమరాంబికా సేవ సమితి అధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు..64 రోజులకుగాను రూ.35,24,402ల ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూధన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రవి వీర్ కుమార్, నర్సింలు, యాదగిరి,రాజు, వరుణాచారి, మహేష్, నరేష్, శ్రీనివాస్ శర్మ, శంకర్ శర్మ, సేవా సమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించిన విద్యార్థిని అభినందించిన ఆర్డీవో



నవ తెలంగాణ-నర్సాపూర్

అంతర్జాతీయ సాఫ్ట్ బాల్ క్రీడల్లో నర్సాపూర్ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి దేవి సింగ్ ఈమధ్య జపాన్ దేశంలోని కొచి లో జరిగిన అంతర్జాతీయ సాఫ్ట్బాల్ క్రీడల పోటీలో నాలుగో స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా విదేశాల్లో సాఫ్ట్‌బాల్ క్రీడల్లో నాలుగవ స్థానం పొందిన విద్యార్థి దేవి సింగ్ ను గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ బిక్షమయ్యతోపాటు అధ్యాపక బృందం నర్సాపూర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలికారు. ఈ ర్యాలీ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాల నుంచి బయలుదేరి నర్సాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం వరకు సాగింది. అనంతరం నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాసులు సాఫ్ట్ బాల్ అంతర్జాతీయ క్రీడల్లో నాలుగవ స్థానం నిలిచినందుకు విద్యార్థి దేవి సింగ్‌ను అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడలతోపాటు చదువు పై కూడా శ్రద్ధ వహించి పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత పదవులు పొందాలన్నారు. అంతర్జాతీయ క్రీడల పోటీల్లో నర్సాపూర్ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థి దేవిసింగ్ నాలుగో స్థానం పొందడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులతోపాటు. కళాశాల ప్రిన్సిపల్ బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

అకారణంగా వేసిన విద్యుత్ స్తంభాలు తొలగించాలి

నవ తెలంగాణ-నర్సాపూర్


తనకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అకారణంగా తన పొలంలో నుంచి వేసిన మూడు విద్యుత్ స్తంభాలను తొలగించాలని .నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని హనుమంతపూర్ గ్రామానికి చెందిన రైతు మాణిక్య రెడ్డి అన్నారు గురువారం ఆయన మాట్లాడుతూ తన పంట పొలంలో నుంచి తమ గ్రామానికి చెందిన పిల్లి సత్యనారాయణ అనే వ్యక్తి తనకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తన పొలంలో నుంచి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారన్నారు .తన పొలం సాగు చేసుకుందామంటే విద్యుత్ స్తంభాల వల్ల ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. ఈ విషయమై విద్యుత్ అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్‌పై అధికారులు పట్టించుకొని తన పొలంలో నుంచి వేసిన విద్యుత్ స్తంభాలను తొలగించాలని ఆయన అధికారులకు మొరపెట్టుకుంటున్నారు.

అతివేగంతో వాహనాలు నడపరాదు

నవతెలంగాణ-రేగోడు

అతి వేగంగా వాహనాలు నడపరాదని ఎస్ఐ సత్యనారాయణ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొత్తవన్ పల్లి రోడ్డు రోడ్డుపై వాహనాలు నడిపేవారు అతి వేగంగా వాహనాలు నడపరాదని ఆయన వాహన దారులకు సూచించారు. గతంలో కొత్తవాన్ పల్లి శంకరంపేట రోడ్డుపై అతి వేగంతో వెళుతూ టు వీలర్ వాహనదారులు అతివేగంతో వాహనాలు నడుపుతూ బోల్తా పడి మరణించారని తెలిపారు. అదేవిధంగా ఇటీవల శంకరంపేట నుంచి వస్తున్న వైకుంఠ రథం అతి వేగంగా నడపడంతో వేగాన్ని అదుపు చేయలేక టీవీఎస్ ఎక్సెల్ బండికి ఢీకొట్టడంతో టీవీఎస్ ఎక్సెల్ నడుపుతున్న వ్యక్తి గాయాలపాలై ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని తెలిపారు. ముఖ్యంగా వాహనదారులు హెల్మెట్, ఆర్సి ఇన్సూరెన్స్ అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. మద్యం సేవించి, మితిమీరిన వేగంతో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వికలాంగులను అన్ని విధాలుగా ఆదుకుంటా



నవ తెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న వికలాంగులను అన్ని విధాలుగా ఆదుకుంటానని శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా అన్నారు. గురువారం పబ్బ మహేష్ గుప్తా సహకారంతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 285 మందికి టి ఎస్ ఆర్ టి సి ద్వారా ఉచిత బస్సు పాస్‌లను జారీ చేయించి వికలాంగులకు అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ శివంపేట మండలంలో ఉన్న వికలాంగులకు తన సొంత డబ్బులతో సంవత్సరం వరకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించారు. గతంలో వికలాంగులకు ట్రై సైకిల్ సైతం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సొంత డబ్బులతో ఆర్టీసీ ద్వారా ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించినందుకు జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తకు వికలాంగులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివంపేట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజపేట పద్మా వెంకటేష్, సీనియర్ నాయకులు కృష్ణారావు, దంతాన్ పల్లి సర్పంచ్ దుర్గేష్ , అల్లిపూర్ సర్పంచ్ శ్రీనివాస్, ఆర్టీసీ ఉద్యోగి యాదగిరి, నాయకులు దొడ్ల అశోక్, గొల్ల మహేష్ , త్రినేష్ గౌడ్, శోభన్ గౌడు, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నిల్వ చేసిన ఇద్దరి అరెస్ట్



- 7 కేజీల ఎండు గంజాయిని సీజ్ చేసిన ఎక్సైజ్ పోలీసులు

నవతెలంగాణ జగదేవపూర్

జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సయిజ్ అధికారి శ్రీనివాస మూర్తి ఆదేశాల మేరకు ఎక్సయిజ్ ఇన్స్పెక్టర్ బ్రహ్మానందరెడ్డి, ఎక్సయిజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తమ సిబ్బందితో కలసి జగదేవ్ పూర్ మండలంలోని మునిగడప రెవెన్యూ గ్రామం అయిన గోపాల్‌పూర్‌లో తనిఖీ చేశారు. అక్కిరాజు భాస్కర్ ఇంట్లో 7 కేజీల ఎండు గంజాయి దొరికింది. ఎక్సైజ్ అధికారులు ఇద్దరు నిందితులు అక్కరజు భాస్కర్, జాలి నగేష్‌పై కేసు నమోదు చేశారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్కు పంపారు. తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ నర్సింహులు, కానిస్టేబుల్స్ బాబు, కర్ణకర్, మౌనిక, రేణుక పాల్గొన్నారు.

దుబ్బాకలో ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి



నవతెలంగాణ-దుబ్బాక

భారత మాజీ ఉప ప్రధాని డా.జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బుధవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి అంబటి బాలేష్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.జగ్జీవన్ రామ్ సంఘ అధ్యక్షుడు ఇస్తారిగల్ల ఎల్లం,మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఆస స్వామి, జగ్జీవన్ రామ్ సంఘ సభ్యులు లింగయ్య, చిన్నరాజు, మహేష్, బిఆర్ఎస్, బిజెపి నాయకులు దొమ్మాట భూపాల్, సున్కోజి ప్రవీణ్ పలువురున్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి















నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శశిధర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టాపురం లక్ష్మణ అన్నారు. గురువారం సిద్ది పేటలో గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సమ్మెకు సిఐటియు ,ఏఐటియుసి సంఘాల ఆధ్వర్యంలో సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులు కార్మికుల సమస్యలను పరిష్కరించి వారిని పర్మినెంట్ చేసి బేసిక్ సాలరీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన లేబర్ రద్దు చేయాలని కార్మిక చట్టాలను యథావిధిగా అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ,సిఐటియు నాయకులు, ఆయా విద్యార్థి సంఘాల నాయకులు, గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

గ్రామ పంచాయతీ సిబ్బందినీ పర్మినెంట్ చేయాలని, పంచాయతీ కార్మికులకు జీఓ నెం. 60 ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. గురువారం రోజున గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మెను కొండపాక మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం అందించాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరిలో పారిశుద్ధ్య కార్మికులు, స్వీపర్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్స్ వివిధ కేటగిరిలలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వీరందరూ పేద, బలహీన వర్గాలకు చెందినవారు. 2011 సం?లో కార్మికుల నియామకం తర్వాత గడచిన 12 సం?లలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పంచాయతీలో కొత్త కార్మికులను నియమించాలన్నారు. నియమించిన కార్మికులకు అందరికి సమానంగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. అప్పటికే నియమించబడిన పాతవారి వేతనాలనే కొత్తవారికి కలిపి పంచడంతో అనేక పంచాయతీలలో అతి తక్కువ వేతనాలకు పనులు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం.51 తీసుకొచ్చి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశ పెట్టింది. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్న కార్మికుల జీతాలు పెరగడం లేదని అన్నారు. వాగ్దానాలు తప్ప ఏ ఒక్కటీ అమలుకు నోచుకోలేదు. పంచాయితీ సిబ్బందికి అడుగడుగునా వివక్షతే ఎదురవుతుందని ఆందోళన చెందుతున్నారు. గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల న్యాయమైన డిమాండ్ల వ రిష్కారానికై (గ్రా వ ం

పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జె.ఎ.సి. నాయకులు కలిసి రావాలని కోరారు.ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బర్మ మండల అధ్యక్ష కార్యదర్శులు ఆరుట్ల నర్సింలు, జాలిగామ ప్రభాకర్ నాయకులు కొమ్ము నర్సింలు, తాటోజు మల్లేశం తలపాక లక్ష్మీ చిలుముల భాగ్యలక్ష్మి భోగి సాయికుమార్ కరుణాకర్ కిన్నెరకల అమ్ముల సత్తయ్య కనకవ్వ పుష్ప నర్సవ్వ లచ్చవ్వ రాజు నవీన్ లక్ష్మణ్ మల్లేశం చంద్రయ్య ఐలయ్య బిక్షపతి శ్రీనివాస్ కిష్టయ్య లచ్చవ్వ నరహరి కృష్ణ సుధాకర్ రాజు గోపాల్ పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జె.ఎ.సి. ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతుగా హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట గురువారం కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ పేద, బలహీన వర్గాలకు చెందిన వారే గ్రామపంచాయతీ కార్మికులుగా పని చేస్తున్నారని అన్నారు. కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా పంచాయతీలలో కొత్త కార్మికులను నియమిస్తూ సర్పంచ్ లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారాన్నరు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను గుర్తించి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వేతనాలను ప్రతినెల అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వస్త్రాల ప్రమోద్ , మండల అధ్యక్షుడు దుర్గయ్య సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొమురవెల్లి

గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని మత్స్య కార్మిక సంఘం జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, కార్మికులను నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. పంచాయతీ సిబ్బందికి అన్ని కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరారు. 8 గంటల పని దినాలను అమలు చేయాలన్నారు వారాంతపు, పండుగ సెలవులను కార్మికులకు పొందుపరచాలని తెలిపారు. కార్మికులపై వేధింపులు అక్రమ తొలగింపులు ఆపివేయాలని, సిబ్బందికి సరిపడా యూనిఫారాలతో పాటు అలవెన్సులను అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పరుశురాములు, సార్ల శ్రీనివాస్, సాయిలు, రాజలింగం, లక్ష్మయ్య, ఉప్పలవ్వ, మల్లేశం, యాదగిరి, నర్సింలు, పుష్ప, కళ పాల్గొన్నారు

నవతెలంగాణ-చేర్యాల

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు తమ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని వెంకట మావో అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు కేసీఆర్ పాలనలో వెట్టి చాకిరికి గురవుతున్నారని, పనికి తగ్గ వేతనం లభించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఒకే కార్మికుడు మల్టీపర్పస్ విధానం వల్ల అనేక రకాల పనులు నిర్వహించాల్సి వస్తుందని, పనులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రమాదాలకు గురవుతున్న పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం వీరి పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలని, కార్మికుల వల్ల గ్రామ పంచాయతీలు పరిశుభ్రంగా ఉంటున్నాయని, పరిశుభ్రతలో మన రాష్ట్రం అనేక అవార్డులు సాధించిన ఘనత ఈ గ్రామ పంచాయతీ సిబ్బంది వల్లనేనని, కానీ వీరికి ఏమాత్రం గుర్తింపు లేదన్నారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా ప్రతి గ్రామపంచాయతీ కార్మికునికి నెల కు రూ.19వేలు పెంచాలని, ప్రమాద బీమా వర్తింపచేయాలని కోరారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 8 గంటల విధానం అమలు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికుల్లో అర్హత ఉన్నవారికి పదోన్నతులు కల్పించాలని, ముఖ్యమైన 17 డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఈ సమ్మెను కొనసాగించాలన్నారు. ఎవరి బెదిరింపులకు, బుజ్జగింపులకు తలొగ్గకుండా కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ రేపాక కుమార్, రైతు సంఘం మండల కమిటీ సభ్యులు పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు గర్నపల్లి చంద్రం, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల నాయకులు మనోజ్ కుమార్, సాయి, కరుణాకర్, పంతం రమేష్, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ ల కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు ఎంపీడీవో కార్యాలయం ముందు మండలానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం నిరవధిక సమ్మె చేపట్టారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ(సీఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం నుంచి నిరవధిక సమ్మెను చేపడుతున్నట్లు జేఏసీ జిల్లా నాయకురాలు దేవుల పల్లి బాల్ నర్సవ్వ తెలిపారు. మొదటి రోజు చేపట్టిన సమ్మెకు సమాచార హక్కు చట్టం జిల్లా నాయకులు ఏటి ఆంజనేయులు మద్దతు తెలిపి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకుడు దేవులపల్లి రాజమౌళి, మండల అధ్యక్షుడు దేవులపల్లి మల్లయ్య, మండల కార్యదర్శి చిట్యాల కనకయ్య, మల్లయ్య, కనకయ్య, ఐలేని వెంకన్న, పిల్లి రవి, మల్లమర్రి బలరాం, బంధారం రాజు, ఆరె సంపత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఏళ్ల తరబడి గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించి, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వారిని పర్మినెంట్ చేయాలని సీఐటీయూ మండల నాయకులు ఎండీ. సాధిక్ డిమాండ్ చేశారు. గురువారం ఉమ్మడి దుబ్బాక మండల పరిధిలోని 30 గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులు వారి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్త సమ్మె బాట చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ మండల నాయకులు ఎండీ. సాధిక్ కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బందిని పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. జీవో ప్రకారం వేతనాలను పెంచాలని ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు కనీస వేతనాల తో పాటు వారిని పర్మినెంట్ చేయడం కోసం జరుగుతున్న పోరాటాలకు ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఏళ్ల తరబడి గ్రామ పంచాయితీల్లో వారికి సేవలను అందిస్తున్న వారి సమస్యలను పట్టించుకోకపోవడం ఎంత వరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి గ్రామ పంచాయితీల్లోపని చేసేందుకు కార్మికులు కావాలి కానీ వారి బాగోగులు మాత్రం పట్టవా అని మండిపడ్డారు. జీవో ప్రకారం గ్రామ పంచాయితీల్లో పనిచేసే కార్మికులందరికీ న్యాయం చేసే వరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తాము ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు ప్రశాంత్, శ్రీను,రవి, శ్రీకాంత్, దుర్గవ్వ, ఎల్లవ్వ, బాబాయి, లచ్చవ్వ పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన డీఈవో



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి గురువారం సందర్శించారు. మండలంలోని కేజీబీవీ, జప్తి నాచారం, సిరసనగండ్ల ప్రాథమిక పాఠశాల, మర్పడగ లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను డీఈవో సందర్శించారు. ఈ సందర్భంగా విద్యా విషయక అంశాలను పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో మన ఊరు మనబడి కింద జరుగుతున్న పనులను పరిశీలించి సూచనలు చేశారు. విద్యార్థుల పఠన స్థాయిని పరిశీలించి అందరూ ధారాళంగా చదివేల కృషి చేయాలని సూచించారు. పఠనోత్సవ కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలన్నారు. బడిలో చేరిన ప్రతి పిల్లవాడు అన్ని అంశాల్లో మెరుగుపడేలా తీర్చిదిద్దాలన్నారు. మర్పడగ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎంఈఓను సన్మానించిన టీపీయూఎస్



నవతెలంగాణ-చిన్నకోడూరు

తెలంగాణా రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా ఐఐటి బాసరలో అత్యధికంగా 377 సీట్లు సాధించి అగ్రస్థానంలో నిలవగా, సిద్దిపేట జిల్లాలో చిన్నకోడూరు మండలం ఐఐటి బాసరలో 47 సీట్లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. చిన్నకోడూరు మండలం ప్రథమ స్థానం సాధించడానికి అవిరాళంగా కృషి చేసినారని, అదే విధంగా వచ్చే విద్యా సంవత్సరం కూడా ఇదే విధమైన స్ఫూర్తితో ముందుకెళ్లాలని, ప్రధానోపాధ్యాయులందరికీ టిపియుఎస్ చిన్నకోడూరు మండల అధ్యక్షులు గడ్డం దేవదాస్ అభినందనలు తెలిపారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డిని టిపియుఎస్ మండల పక్షాన సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బైతి భాస్కర్, మండల బాధ్యులు నందకుమార్, గుండ్లరాజు పాల్గొన్నారు.

డిగ్రీ, పీజీ అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-సిద్దిపేట

డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి డిగ్రీ ప్రథమ,ద్వితీయ, తృతీయ, పిజి ప్రథమ, ద్వితీయ సంవత్సర కోర్సుల్లో అడ్మిషన్ పొందుటకు నోటిఫికేషన్ వెలువడిందని, ఈనెల 31 చివరి రోజని రీజనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ మధుసూధన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ అడ్మిషన్ పొందే విద్యార్థులు డిగ్రీ ప్రథమ సంవత్సర%శీ% లో అడ్మిషన్ పొందుటకు ఇంటర్మీడియట్/ఓపెన్ స్కూల్ సొసైటీ తత్సమాన కోర్సుల్లో పాసైన వారు అర్హులని, పిజి ప్రథమ సంవత్సర%శీ% లో అడ్మిషన్ పొందుటకు డిగ్రీ తత్సమాన కోర్సుల్లో పాస్ అయిన వారు అర్హులని తెలిపారు. ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని, రిజిస్ట్రేషన్ ఫారం తో పాటు సంబంధించిన ఒరిజినల్స్ మరియు జిరాక్స్ సర్టిఫికెట్స్ కాపీలు తీసుకొని సమీప అభ్యాసకుల సహాయ కేంద్రంలో వెరిఫికేషన్ చేయించుకున్న తరువాత, మీసేవ లేదా ఇంటర్నెట్ కేంద్రాల్లో ఫీజు చెల్లించిన తరువాత రిజిస్ట్రేషన్ ఫారం మరియు జిరాక్స్ సర్టిఫికెట్స్ కాపీలు అభ్యాసకుల సహాయ కేంద్రంలో సమర్పించాలని తెలిపారు. మిగతా వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్థానిక అభ్యాసకుల సహాయ కేంద్రంలో సంప్రదించాలని, 7382929615 నెంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు.

రేపు బోనాలు

నవతెలంగాణ-దుబ్బాక

ఆషాడ మాస సందర్భంగా దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో గల శ్రీ మహంకాళి అమ్మవారికి ప్రతి ఏటా అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పిస్తారు. ఈనెల 8న బోనాలు, 9న వనభోజనాల కార్యక్రమం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు వడ్ల కృష్ణమూర్తి తెలిపారు. లచ్చపేట వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహంకాళి అమ్మవారికి భక్తితో బోనాలు సమర్పించాలని 10 ,11వ వార్డుల కౌన్సిలర్లు కూరపాటి బంగారయ్యనందాల శ్రీజ శ్రీకాంత్ కోరారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ

- డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్



నవతెలంగాణ-సిద్దిపేట


రాష్ట్రం లోని అన్ని వర్గాల ప్రజలను కెసిఆర్ నమ్మించి మోసం చేస్తున్నాడని, కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని కొల్లగొడుతున్నాడని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అవుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మామిడ్యాలా శ్రీనివాస్ , డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ లు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ కేవలం ఎన్నికల సమయం లో ప్రజలకు తప్పుడు హామీలు ఇస్తూ, గద్దెనెక్కాకా ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నరన్నారని అన్నారు. కెసిఆర్ సర్కార్ వల్ల అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయి అసమ్మతి తో వున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద ప్రజల పార్టీ అని, అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం కాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ఇల్లు లేని ప్రతి నిరుపేద కు ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు ఇస్తు, వికలాంగుల కు, వితంతువులకు, వృద్దుల కు రూ 4000 పెన్షన్ ఇచ్చి ఆదుకుంటమన్నారు. రాబోయే ఎన్నికల్లో కెసిఆర్ గ్యారడీ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరని, తెలంగాణ రాష్ట్రం ఇచ్చినా సోనియా గాంధీ కి బహుమతి గా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తోనే ఉంటారని ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షు లు మీసం మహేందర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ చిన్నకోడూరు మండల అధ్యక్షులు ఉడుత జయంత్ పాల్గొన్నారు

కోట మైసమ్మ రోడ్డును వెంటనే పూర్తి చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్ : ఇంద్ర పార్కు కోట మైసమ్మ కిలోమీటర్ రోడ్డు 7 సంవత్సరాల నుండి పూర్తి కావడం లేదని గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు అజ్గర్ అన్నారు. గురువారం మాదాటి జస్వంత్ రెడ్డి ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నియోజకవర్గం లో ఈ దుస్థితి నెలకున్నదన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం గజ్వేల్ లో ఏ స్థాయిలో అభివృద్ధి చేసిందో ఈ రోడ్డు దుస్థితి చూస్తే తెలుస్తుంది అన్నారు. ఇంద్ర పార్క్ నుండి కోట మైసమ్మకు వెళ్లే స్థానికులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని ఆయన ఆవేదన చెందారు. వెంటనే పనులు పూర్తి చేయాలని, రోడ్డులో ఇల్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రోడ్డులో ఇల్లు కోల్పోయిన వారికి కొందరికి మాత్రమే ఇచ్చి మిగతా వారికి ఇవ్వడం లేదని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా 2014లో ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ పట్టణంలో 5వేల ఇండ్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చినప్పటికీ ఒక్కరికి కూడా ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేదలందరికీ ఇల్లు నిర్మించి ఇస్తామని ఆయన అన్నారు. గజ్వేల్ మున్సిపల్ లో 6వేల కుమంది పైగా అద్దె కొంటున్నారని ఆయన చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చర్యలు చేపట్టాలన్నారు.

కెనాల్ పరిశీలించిన మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి



నవతెలంగాణ-నంగునూరు

మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు కమలయపల్లి డి-3 కెనాల్ పైపు లైన్ పనులను మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి గురువారం పరిశీలించారు. వానాకాలం ప్రారంభమైనందున పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగు పురెందర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉల్లి మల్లయ్య, ఎస్ఈ బస్వరాజు, డిప్యూటీ ఈఈ చంద్రశేఖర్, ఏఈ ఇర్ఫాన్, రాంరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా పడాల రాములు



నవ తెలంగాణ -దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా పరిధిలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పడాల రాములు నియామకమయ్యారు. ఈ మేరకు టిపిసిసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్. మల్లు రవి ఆదేశాలు మేరకు గురువారం నియోజవర్గ కేంద్రమైన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి తనయుడైన శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా నియమితులైన పత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం దౌల్తాబాద్ లో స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా నియమించినందుకు దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి నయవంచన లేకుండా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, తాజా మాజీ అధ్యక్షుడు దశరథ రెడ్డి, మాజీ సర్పంచ్ మాదంశెట్టి భద్రయ్య, పడాల మల్లేశం, బండారు లాలు, అన్నా రెడ్డి గారి సంపత్ రెడ్డి, యాకటి ఆంజనేయులు, సంభాగ సురేందర్, పులే వెంకటేశం, జంగం రాములు, జంగాపల్లి మల్లారెడ్డి, ఇందుప్రియల్ ఉపసర్పంచ్ అన్నా రెడ్డి గారి నరసింహారెడ్డి, సోషల్ మీడియా మండల కన్వీనర్ పిట్ల కనకరాజు, బ్యాగరి రాజు , దొమ్మాట ఇమాన్, ఎర్రయ్య , తుమ్మ సత్తయ్య తోపాటు పాల్గొన్నారు.

తుక్కాపూర్ గ్రామస్తుకు అండగా ఉంటాం


- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.



నవతెలంగాణ-తొగుట

అనుమతులు ఇచ్చేది మీరే...కూల్చేది మీరేనా... కూల్చిన కట్టడాలు తిరిగి నిర్మించకుంటే ఎంపి ఇంటి ముందు చెత్త పోయండి.డంపింగ్ యార్డు, స్మశానవాటికల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చి న అధికారులను సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి గ్రామంలో ని డంపింగ్ యార్డ్, స్మశానవటికలను ఇరిగేషన్ అధికారులు కూల్చివేయగా మంగళవారం రోజు గ్రామస్థులు పెద్ద యెత్తున నిరసన చేయగా బుద వారం కూడా గ్రామస్థులు ప్రాజెక్టు నిర్మాణం పను లు అడ్డుకొని వంటా వార్పు కొనసాగించారు. గ్రామంలో జరిగిన సంఘటన పట్ల స్పందించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి గ్రామస్థులు చేపట్టిన నిరసన ప్రదేశానికి వచ్చి సంఘీభావం ప్రకటించారు.అనం తరం ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజక వర్గంపై మంత్రి హరీష్ వివక్ష ఇంకెన్నాళ్ళు కొన సాగిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తుక్కాపూర్ గ్రామ సమస్యలపై న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు.తుక్కాపూర్ గ్రామంలో డంపింగ్ యార్డు, స్మశాన వాటికల నిర్మాణానికి ప్రభుత్వ అధికారులు ఆనాడు అనుమతులు ఇచ్చి నేడు గ్రామ ప్రజలకు సమాచారం లేకుండా కూల్చివేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రామ ప్రజలు ధైర్యంగా ఉండాలని వారికి అండగా తాను నిలబడుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి గాంధారి లతా నరేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు అక్కం స్వామి,తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ చిక్కు డు చంద్రం ముదిరాజ్,పిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధా న కార్యదర్శి రేపాక తిరుపతి,తుక్కాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు విజయ్ రెడ్డి, గ్రామ స్థులు ఉన్నారు.

రజినికి అభినందనలు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని చేబర్తి గ్రామానికి చెందిన చాట్లపల్లి రజని విద్యార్థినికి బీబీనగర్ డిఫెన్స్ కాలేజీలో సీటు సాధించిం ది. గురువారం మండల పరిధిలోని సిఎం దత్తత గ్రామమైన ఎర్రవల్లి సర్పంచ్ మొండి భాగ్య బిక్షపతి, విద్యార్థి రజిని అభినందించి, శాలువతో సన్మానించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి ఆర్మీ డిఫెన్స్ డిగ్రీ కాలేజీలో సీటు సాధించటం గర్వకారణమన్నారు. ఉన్నత చదువులలో రాణించి జీవితంలో స్థిరపడాలన్నారు.



రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న వారి వివరాలు సేకరించాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్ : మెదక్-ఎల్కతుర్తి ఫోర్ లైన్స్ రహదారి నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సేకరించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఆర్ అండ్‌బీ, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. మెదక్ - ఎలకతుర్తి నాలుగు వలసల రహదారి నిర్మాణం పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా చేపట్టిన మెదక్ - ఎల్కతుర్తి నాలుగు వరసల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఈ రహదారి గ్రామాల మీదుగా వెళ్ళినప్పుడు రహదారిని ఆనుకుని ఉన్న ఇండ్లు, ఇతర నిర్మాణాలను ప్రజలు కోల్పోతున్నారని అన్నారు. కోల్పోతున్న ఇండ్లు మరియు ఇతర నిర్మాణాల వివరాలను ఆర్ అండ్ బి మరియు నేషనల్ హైవే అథారిటీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోతున్న నిర్మాణాల వివరాలను పూర్తిస్థాయిలో సేకరించి అందజేయాలని అన్నారు. ఈ సమీక్షలో ఆర్ అండ్ బి ఇఇ రాము, నేషనల్ హైవే ఇఇ కరీంనగర్ మనోహర్, బాలముకృష్ణ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి



నవతెలంగాణ-మర్కుక్ : గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .గురువారం మర్కుక్ ఎంపీపీ కార్యలయంలో ఎంపీవో రాజలింగం కు గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు .ప్రస్తుతం 5000 నుండి 9500 వేతనాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్మికులందరికీ ఈఎస్ఐపిఎఫ్ ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు .11వ పీఆర్సీ ప్రకారం కనీసంగా 19 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఉన్న గ్రామాల్లో వేతనాలు చేయడం లేదన్నారు .తమకు అనారోగ్య సమస్యలు వచ్చిన ప్రజలందరూ ఆరోగ్యం బాగుండాలని పనిచేస్తున్న గ్రామపంచాయతీ వర్కర్ లందరికీ ప్రభుత్వం జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ మండల అధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి మల్లేష్, నర్సింలు, నాగయ్య, బాబు, లక్ష్మి లక్ష్మయ్య, బాలయ్య, మంజుల, తదితరులున్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోండి



నవతెలంగాణ-కొండపాక

మంత్రి హరీష్‌రావు కృషితో యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించడం జరుగుతుందని 18 సంవత్సరాలు నిండిన యువకులు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని బీఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ తెలిపారు. ఈనెల 11 లోపు తగిన ధ్రువపత్రాలను స్థానిక నాయకులకు అప్పగిస్తే దరఖాస్తు చేపిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నవతెలంగాణ

కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా సుదర్శన్ గౌడ్

నవ తెలంగాణ-నర్సాపూర్



శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కొడకంచి సుదర్శన్ గౌడ్ రెండవసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో రెండవసారి మండల అధ్యక్షులుగా ఎన్నిక చేసినందుకు .కాంగ్రెస్ పార్టీని శివంపేట మండలంలో గ్రామ గ్రామాన బలోపేతం చేస్తానన్నారు. తనను రెండవసారి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, తన నియమకానికి కృషిచేసిన టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజు రెడ్డికి, రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్ రవీందర్ రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

పశు వైద్యశాలలో వరల్డ్ జూనోసిస్ డే

నవ తెలంగాణ-మెదక్ టౌన్



జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని పశు వైద్యశాలలో వరల్డ్ జూనోసిస్ డే సందర్భంగా పెంపుడు జంతువులకు ఉచితంగా రేబిస్ నివారణ టీకాలు వేశారు. పట్టణంలోని పలువురు పెంపుడు జంతువులకు ఏడి వెంకటయ్య ఆధ్వర్యంలో టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ వెటర్నర్ రాకేష్, భానుచందర్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

జప్తి శివనూర్‌లో హరితాహారం

నవతెలంగాణ-నార్సింగి



హరిత హారంలో భాగంగా చెట్లను పంచే కార్యక్రమం నార్సింగి మండలం జప్తి శివనూర్ గ్రామంలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ షరీఫ్ షేక్ నాయకత్వంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి 5 మొక్కల చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహిస్తున్న హారితహారం కార్యక్రమంతో ప్రకృతికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షరీఫ్ షేక్‌తో పాటు పంచాయితీ కార్యదర్శి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ బాలమని, వార్డ్ సభ్యులు నయీం, సాలెమ్మ, గంగయ్య, స్వాతి, స్వామి, అంగన్వాడి టీచర్ శివలక్ష్మి, లావణ్య, మధు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-నార్సింగి



నార్సింగి మండలం సంకాపూర్ తాండాలో ఎస్టి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు నార్సింగి జెడ్.పీ.టి.సీ బానాపురం కృష్ణా రెడ్డి జెడ్.పీ నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ బీ.అర్.ఎస్ ప్రభుత్వం ఏ ప్రభుత్వం చేయని విధంగా గిరిజనుల అభివృద్ధి కొరకు పథకాలను అమలు పరుస్తోందని, గిరిజన తాండాలను గ్రామ పంచాయితీలుగా గుర్తించి తాండా ల అభివృద్ధికి నాంది పలికిందన్నారు. ఈ కార్యక్రమంలో సంకపూర్ తాండా సర్పంచ్ రాజా సింగ్, వైస్ ఎంపిపి సుజాత శంకర్, బీ.ఆర్.ఎస్ పార్టీ నార్సింగి మండల అధ్యక్షుడు మైలారం బాబు, శంకరంపేట పార్టీ మండల అధ్యక్షుడు రాజు, పీ.ఏ.సీ.ఎస్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ మాజీ ఛైర్మన్ తౌర్యా నాయక్ పాల్గొన్నారు.

ధర్మరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి

మెదక్ విభాగ్ వ్యవస్థ ప్రముఖ నారాయణ

నవతెలంగాణ పెద్ద శంకరంపేట్



ధర్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ వ్యవస్థ ప్రముఖ నారాయణ అన్నారు. గురువారం పెద్ద శంకరం పేటలోని తిరుమలపురం సంస్కార్ విద్యాలయంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆషాడశుద్ధ పౌర్ణమి సందర్భంగా వేద వ్యాసుని జయంతి పురస్కరించుకొని పది రోజులపాటు గ్రామాలలో గురుపూజోత్సవ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గురువు యొక్క ప్రాధాన్యతను హిందూ సంస్కృతిలో గురుపరంపర గురించి ఆయన వివరంగా చెప్పారు. ఆర్ఎస్ఎస్ కాషాయ ధ్వజాన్ని మాత్రమే గురువుగా స్వీకరించి స్వయం సేవకులు గురుదక్షానను సమర్పిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్. కమలాపూర్ ఎంపీటీసీ స్వప్న రాజేశ్వరరావు. ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్ రెడ్డి సీతారామారావు రవివర్మ బీరప్ప సర్వేశ్వర్ సతీష్ గౌడ్ బండల శ్రావణ్ మధు. స్వయం సేవకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్

- అధ్యక్షుడి నియామకాల్లో గందరగోళం

నవతెలంగాణ-నార్సింగి

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాబోయే సార్వత్రిక ఎన్నికల కోసం గెలుపే లక్ష్యంగా సన్నద్ధం అవతున్నట్టు కనిపిస్తుంది. అందులో భాగంగా మండల, పట్టణ నాయకులను నియమిస్తూ కార్యకర్తలలో నూతన ఉత్సాహాన్ని నింపుతుంది. మరో పక్క మండల అధ్యక్ష నియామకాల్లో గందరగోళం కూడా నెలకొంటుంది. నార్సింగి మండల అధ్యక్షుడి నియామకంలో కూడా అదే జరిగింది. బుధవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ తరపున మొదట నార్సింగి మండల అధ్యక్షునిగా సేరిపల్లి గ్రామానికి చెందిన కంచర్ల గోవర్ధన్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏం జరిగిందో ఏమో గానీ గంటల వ్యవధిలో మరోసారి ఉత్తర్వులు జారీ చేస్తూ నార్సింగి పట్టణానికి చెందిన ఆకుల శ్రీనివాస్ గౌడ్ ను నియమించింది. కొద్ది సేపు పార్టీ కార్యకర్తలు గందరగోళానికి గురయ్యారు. ఎట్టకేలకు గురువారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు



శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక లోని పార్టీ కార్యాలయంలో నార్సింగి మండల అధ్యక్షునిగా ఆకుల శ్రీనివాస్ గౌడ్‌కు నియామక పత్రం అందజేసి గందరగోళానికి తెర దించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్ గౌడ్‌లు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. టీ.పీ.సీ.సీ ఆదేశానుసారం మండల, పట్టణ అధ్యక్షుల నియామకం జరిగిందని నియమితులైన అధ్యక్షులు పార్టీ కార్యకర్తలతో కలిసి ముందుకు సాగాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ విధిగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షునిగా నియమించిన టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి, మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి కి, దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు





శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. తన పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, అదే విధంగా వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ రావడానికి నాయకుల తో ప్రజల తో మమేకమై ముందుకు సాగుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఇంఛార్జి తో పాటు డీసీసీ నాయకులు ఈరప్ప యాదగిరి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వినోద్, మండల ఫిషర్మేన్ అధ్యక్షడు సుధాకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి, పార్టీ నాయకుడు అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా లింగమ్ గౌడ్

నవ తెలంగాణ-నిజాం పెట్

నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన బక్కన్నగారి లింగం గౌడ్‌ను మండల పార్టీ నాయకులు ఆయనను ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మహేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిజాంపేట మండల అధ్యక్షునిగా బక్కన్న గారి లింగం గౌడ్‌ను పార్టీ నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు కాంటారెడ్డి తిరుపతి రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షులు లింగం గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ తనను రెండవసారి అధ్యక్షునిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షులు కంటారెడ్డి తిరుపతిరెడ్డికి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి ఏఐసీసీ అధ్యక్షులు కరిగే గారికి రాహుల్ గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాంటారెడ్డి తిరుపతిరెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల సేవాదళ్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దాత్రిక మారుతి, మండల బిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ సామల



మహేష్, జిల్లా బిసి సెల్ సెక్రెటరీ ఆకుల బాలయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బోయిని చంద్రం , మండల యువజన అధ్యక్షులు వినోద్ , సాకలి సిద్దరాముల తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాల ఏర్పాటు చేసిన సీఎంకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-నార్సింగి



తెలంగాణ రాష్ట్రంలో మరో ఎనిమిది ప్రభుత్వ వైద్య కళాశాలలు మంజూరు అయ్యాయి. అందులో భాగంగా మెదక్ జిల్లా ప్రజల చిరకాల కోరిక సీఎం కేసీఆర్ తీర్చినందుకు నార్సింగి జెడ్.పి.టి.సీ బనాపురం కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. 2014 తర్వాత మొత్తం 29 కొత్త వైద్య కళాశాలలు ఏర్పాటు చేసి దాదాపు 10 వేళ మందికి ఎంబీబీఎస్ చదువు కల తీరుస్తున్నారని, ఇప్పుడు మెదక్ ప్రజల చిరకాల వాంఛ తీరుస్తూ జిల్లాకు వైద్య కళాశాల ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఈ మేరకు సీఎం కేసీఆర్, మంత్రి తన్నీరు హరీష్ రావు లకు, మంజూరుకు కృషి చేసిన మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్దిని ప్రజలు దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రం మరింత అభివృధి చెందడానికి తమ వంతుగా వచ్చే ఎన్నికలలో తప్పకుండా బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జెడ్.పి.టి.సి బానాపూరం కృష్ణా రెడ్డి ఈ సందర్భంగా కోరారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి జెడ్పీటీసీ విరాళం

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణ సమీపంలోని హైదరాబాద్ వెళ్లే మార్గంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి. గురువారం శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన వంతు సహాయంగా ఒక్క లక్ష 116 రూపాయల విరాళాన్ని అయ్యప్ప దేవాలయ కమిటీ చైర్మన్ అశోక్ గౌడ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దేవ గౌడ్ రాములు గుప్తా, శ్రీనివాస్ గుప్తా , నోముల మహేష్ గుప్తా ,వేణు చారి ,తదితరులు ఉన్నారు.

మారుమూల ప్రాంతాలకు జియో సేవలు విస్తరించాలి

నవ తెలంగాణ-.నిజాంపేట్



నిజంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గురువారం రోజున ఉమ్మడి రామాయంపేట మండల జియో నెట్వర్క్ సంస్థల ఆధ్వర్యంలో 5జి సేవలు గ్రామీణ ప్రాంతాలలో అందుబాటులో ఉండాలన్న ఉద్దేశం తో 5జి ఫోన్ ఉచితంగా వికలాంగుల కు ఇవ్వాలన్న ఉద్దేశంతో గ్రామానికి చెందిన బైండ్ల చిన్న బాలరాజు వికలాంగుడు అతనికి గ్రామపంచాయతీ ఆవరణలో ఎంపీపీ సిద్ధ రాములు, సర్పంచ్ కవిత రాజ్, జియో నెట్వర్క్ సిబ్బంది చేతుల మీదుగా ఉచిత ఫోన్ అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జియో ఫోన్ నెట్వర్క్ సేవలు గ్రామీణ ప్రాంతాలలో జియో నెట్వర్క్ సేవలు అందించడం సంతోషకరంగా ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పంగ కవిత ఉప సర్పంచ్ తీగల జ్యోతి కార్యదర్శి మమత జియో పాయింట్ మేనేజర్ ఎలేందర్ గౌడ్ శ్రీకాంత్ నవీన్ డిస్ట్రిబ్యూటర్ రవి దుబాసి సంజీవ్ నర్సింలు పంగ రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

వరి నారుమడుల సస్యరక్షణపై అవగాహన

వ్యవసాయ అధికారి రాజశేఖర్

నవతెలంగాణ-వెల్దుర్తి



వర్షాకాలంలో వేసిన నారుమడల సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని మాసాయిపేట వ్యవసాయ అధికారి రాజశేఖర్ అన్నారు. గురువారం మాసాయిపేట మండల కేంద్రంలోని వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి నారుమడులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు. తుకం మడిలో జింక్ లోపం ఉంటే లీటర్ నీటికి రెండు గ్రాముల జింక్ సల్ఫేట్ ను కలిపి పిచికారి చేయాలని సూచించారు ఇనుప దాతులోపం కనుక ఉంటే మొక్క ఎదుగుదలను బట్టి రెండు నుంచి ఐదు గ్రాముల అన్నభేదితో పాటు, 5 నుంచి 1 గ్రామ నిమ్మ ఉప్పు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని కుచించారు నారు పీకడానికి 7 రోజుల ముందు గుంట నార్మడికి 400 గ్రాముల కార్బో ఫ్యూరాన్ గుళికలను ఇసుకలో కలిపి పల్చగా నీరు పెట్టి చల్లాలని సూచించారు. అవసరాన్ని బట్టి మడిలో ఇతర సస్యరక్షణ చర్యలను రైతులు చేపట్టుకోవాలని తెలియజేశారు వీరి వెంట ఏ ఈ ఓ రజిత రైతులు ఉన్నారు

రైతులు పంట నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-మర్కుక్



మండల రైతులు తమ పొలాల్లో ఏఏ పంటలు ఈ వానాకాలం 2023 లో సాగు చేస్తున్నారో వ్యవసాయ విస్తరణ అధికారులు మీ పొలాలకు వచ్చినప్పుడు తెలియజేయాలని మర్కుక్ మండల వ్యవసాయ అధికారి టి. నాగేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మర్కుక్, అంగడి కిష్టపూర్, చేబర్తి, దామరకుంట, గ్రామాలలో పంట నమోదు చేపట్టారు. ఈ వివరాలు ధాన్యం కొనుగోలుతో పాటు ప్రభుత్వం అమలుచేసే వివిధ ప్రణాళికలు ఉపయోగపడతాయని, రైతులకు వివారించారు. ఈ పంట నమోదు కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ,విష్ణు వర్ధన్, రజినీకాంత్ , అశ్విని, రైతులున్నారు.

ఆలయాభివృద్ధికి రూ.10,116 నగదు అందజేత

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రానికి చెందిన కత్తి రమేశ్ తన జన్మదినం సందర్భంగా స్థానిక సాయిబాబా ఆలయాభివృద్ధికి రూ.10,116 నగదును గురువారం సహయంగా అందజేశారు. ఆలయాభి వృద్ధికి తోడ్పాటునందించిన రమేశ్‌ను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కేక్ కట్ చేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ రాగుల నర్సయ్య, గుభిరే మల్లేశం, బోనగం రాజేశం, లక్ష్మినారాయణ, అంజయ్య, దేవిశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగ్గారెడ్డి, జయారెడ్డిపై అభిమానం



నవతెలంగాణ-నంగునూరు

తమ అభిమాన నాయకుడుపై ఒక్కొక్కరు ఒక్కో విధంగా అభిమానం చాటుకుంటుండటం చూస్తూనే ఉంటాం. తాజాగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చెలికాని యాదగిరి యాదవ్. తన అభిమాన నాయకుడైన సంగారెడ్డి ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి కూతురు జయారెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని చెలికాని యాదగిరి తన వ్యవసాయ బావి వద్ద ఉన్న పొలంలో వరి నారుమళ్లతో జగ్గన్నకు జయ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపాడు. వరి నారుమళ్లతో అక్షరాలను రూపొందించి తమ అభిమాన నేతపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నాడు.

జూలై 8న శ్రీనాథ కవి సార్వభౌముడు, బోగిమంటల సంక్రాంతి పుస్తకావిష్కరణలు

నవ తెలంగాణ - సిద్ధిపేట



జూలై 8న శ్రీనాథ కవి సార్వభౌముడు, బోగిమంటల సంక్రాంతి పుస్తకావిష్కరణలు జనగామ జిల్లా పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామంలో కలదని పుస్తక సంపాదకులు శ్రీచరణ్ సాయిదాస్ తెలిపారు. గురువారం సిద్దిపేటలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించి, మాట్లాడుతూ సుమారు వందమంది రచనలతో కూడిన పుస్తక సంకలనాలు ఆవిష్కరణ జరుగనుండడం సంతోషమని , మహాకవి బమ్మెర పోతన జన్మించిన బొమ్మెరలో జరుగుతున్న ఆవిష్కరణ కార్యక్రమంలో కవులు, రచయితలు, సాహితీప్రియులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కవులు ఉంద్రాళ్ళ రాజేశం, మిట్టపల్లి పర్శరాములు, బెజుగామ శ్రీనివాస్, కోణం పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ ఇన్ విలేజ్‌పై అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం నర్మెట గ్రామ ప్రభుత్వ పాఠశాలలో దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం స్కిల్ ఇన్ విలేజ్ అనే అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ యం.డీ.అజీజ్,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సందిరి యాదగిరి, శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్లు వెంకటేశ్వర్లు, మంకాల నర్సింలు, దేశ్ పాండే ఫౌండేషన్ సిద్దిపేట క్లస్టర్ ట్రైనర్ మాచర్ల లావణ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ్ పాండే ఫౌండేషన్ గత నాలుగు సంవత్సరాలుగా ఎస్ఐవి కార్యక్రమాన్ని ప్రారంభించి, పాఠశాల విజయాల్లో తమ వంతు పాత్రను పోషించడం హర్షించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత, ఆంగ్ల భాష పైన అవగాహన, సులభతరంగా ఆంగ్ల భాషను నేర్చుకోవడం వంటి వాటిపైన ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐవి ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

గణపతి దేవాలయంలో అన్నదానం

నవాతెలంగాణ-ప్రజ్ఞాపూర్



ప్రజ్ఞాపూర్‌లోని పురాతన మహా గణపతి దేవాలయంలో సంకష్టహర చతుర్థి సందర్భంగా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. గురువారం స్థానికులు శ్రీరాం కృష్ణ, రవి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని సంకష్టహర చతుర్థి కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాందాసు ఇందిరా ప్రభు, కుర్రే లలిత సాయి రెడ్డి, మామిడి లక్ష్మి నరసయ్య గౌడ్, పొద్దుటూరి నరేందర్, చందా రమేష్, చంద శేకరయ్య, పొద్దుటూరి రవీందర్, గోపిశెట్టి రవీందర్ ,మామిడి సురేష్ గౌడ్, కర్ణాకర్ రెడ్డి,అశోక్,రవి, సందీప్, రమేష్, వెంకట్ చారి, మంగళపల్లి సత్యనారాయణ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

కుమ్మర్ల ఫైలెట్ ప్రాజెక్ట్‌కు రూ 2.20 కోట్ల నిధులు మంజూరు

నవ తెలంగాణ-సిద్ది పేట



కుమ్మర్ల అభివృద్ధి కోసం, మరుగున పడుతున్న కుమ్మర వృత్తిని బతికించడానికి, ప్లాస్టిక్ మహమ్మారిని అంతమొందించడానికి రాష్ట్రం లోనే మొట్ట మొదటగా సిద్ది పేటలోనే మట్టి పాత్రల తయారీ కేంద్రాన్ని ఫైలెట్ ప్రాజెక్టులో ఎన్నుకొని మంత్రి హరీశ్ రావు రూ 2.20 కోట్ల నిధులు మంజూరు జీవో కాపీని అందించినట్లు కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు దరిపల్లి శ్రీను, ఫైలెట్ ప్రాజెక్టు ఇన్చార్జి నెల్లుట్ల విజయ్ లు తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యం నుంచి బయట పడటానికి అన్నింటికీ ప్రత్యామ్నాయం మట్టి పాత్రలను వాడడం అని భావించి, మట్టి పాత్రలను వాడడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, కాలుష్యం కూడా లేకుండా ఉంటుందని మంత్రి ఆలోచన చేశారని అన్నారు. అన్ని రకాల చాయి గ్లాస్ లు, వాటర్ గ్లాస్ లు, ప్లేట్స్, బొగొన్లు , ఇట్లో వాడుకునే అన్ని పాత్రలు, ఇంట్లో అలంకరణకు పెట్టుకునే చిన్న చిన్న బొమ్మలు మట్టిని ఉపయోగించి ఆదునికరమైన మిషన్లతో ఇక్కడ తయారు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఫ్యాక్టరీ వల్ల సిద్ది పేట నియోజకవర్గానికి చెందిన అన్ని కుమ్మర కుటుంబాలకి లాభం జరుగుతుందని, ఈ ఫ్యాక్టరీ లో కుమ్మర్ల కు ఉచిత శిక్షణ ని కూడా ఇవ్వడం జరుగుతుందని, సిద్ది పేట నుండే రాష్టం లోని అన్ని జిల్లా లకి మట్టి పాత్రలు అందజేసి మట్టి పాత్రలకు కేరాఫ్ అడ్రస్ గా "సిద్ది పేట కుమ్మర్ల ఫైలెట్ ప్రాజెక్ట్" అని చాటి చెప్పేలా ఉండాలని మంత్రి హరీశ్ రావు సూచించినట్లు తెలిపారు. కుమ్మర్ల కి ధైర్యాన్ని ఇచ్చి కుమ్మర కుటుంబాలకు ఆర్థికంగా చేయుతనందించాలని ఆలోచనతో సిద్దిపేట నియోజకవర్గ కుమ్మర్లకు గతంలో రెండు ఎకరాల స్థలాన్ని కెసిఆర్ నగర్‌లో కేటాయించారని తెలిపారు. దానిలో కుమ్మర్ల ఫైలెట్ ప్రాజెక్టును నిర్మించడానికి మంత్రి రెండు కోట్ల 20 లక్షల రూపాయలను నిధుల జీవో కాపీని అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వర్కోల్ శ్రీనివాస్, జిల్లా నాయకులు గోవిందారం శ్రీనివాస్ , ఫైలెట్ ప్రాజెక్ట్ కో ఇంఛార్జి మూడపల్లి భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నార్లపురం తిరుపతి, కట్కూరి రవీందర్,, జిల్లా యువజన అధ్యక్షులు తరిగొప్పుల రామచంద్రం, శనిగరం ఆంజనేయులు, జిల్లా కోశాదికారి కొలిపాక సంపత్, జిల్లా ముఖ్యనాయకులు, కృష్ణ మూర్తి, జిల్లా యవజన గౌరవ అధ్యక్షులు శాతరాశి రాజు, శ్రీశైలం, రామ్మోహన్, బాలు, రాజు, రాఘు, నగేష్, కిషన్,శ్రీను,భగవాన్, రాములు, కిష్టయ్య మధు, నాంపల్లి కిషన్ ,గోవిందారం శ్రీను,దుంపలపల్లి కనకయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆదాయం పెంచే సిబ్బందికి ప్రోత్సాహం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఆర్టీసీ ఆదాయం పెంచే సిబ్బందికి సంస్థ ప్రోత్సాహాన్ని అందిస్తుందని ఆర్టీసీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ బి.సురేఖ అన్నారు. గురువారం ఆర్టీసీ ఆదాయం పెంచిన పలు ఆర్టీసీ డిపోలకు చెందిన డ్రైవర్,కండక్టర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ ఆదాయం పెంచేందుకు ప్రత్యేక ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు ఆర్టిసి ఎండి సజ్జనార్ తెలిపారన్నారు. గజ్వెల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా పనిచేస్తున్న ఎం. డి. భూరాన్, కండక్టర్ పి.పెంటయ్య సంక్రాంతి ఛాలెంజ్ లో, కె. డి. రెడ్డి, వాలియోదిన్ దసరా ఛాలెంజ్‌లో ఉత్తమ ప్రతిభను కనబరిచినట్టు ఆర్టీసీ యాజమాన్యం గుర్తించిందన్నారు. ఈ మేరకు హైదరాబాదులో జరిగిన సన్మాన కార్యక్రమంలో వీరిని మేనేజింగ్ డైరెక్టర్ శాలువాలతో సత్కరించి ప్రశంస పత్రాన్ని అందజేసరన్నారు. వారికి అభినందనలు తెలియజేస్తూ డిపో ఆవరణలో శాలువాల తో వీరిని సత్కారించమన్నారు. ఆర్టీసీ ఆదాయం పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎఫ్. చారీ, ఎస్. టి. ఐ. కనకలక్ష్మి,ఎస్ డి. ఐ. కె. ఎం. రెడ్డి, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి టీచర్, ఆయాపోస్ట్‌లను భర్తీ చేయాలి

డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామి

నవ తెలంగాణ- గజ్వేల్

అంగన్వాడి కేంద్రాలలో టిచర్, ఆయా పోస్టలను భర్తిచేయకపోవడం వలన పిల్లలకు ఇబ్బందులపాలవుతున్నారని గురువారం దాచారం,క్యాసరం,అనంతరావు పల్లి అంగన్వాడి కేంద్రాలకు వెళ్ళిన సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి గుర్తించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో టిచర్,ఆయా లేకపోవడం ఒక సమస్య అయితే ఈ కేంద్రాల చుట్టూ ప్రహరి గొడ లేకపోవడం మరొక సమస్య దీనికితోడు బాతురూంలు సరిగ్గలేకపొవడంతో పిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు చేర్స్,ఆట వస్తువులున్నాయి కాని మిన్సిపాలిటి పరిదిలొని అంగన్వాడి కేంద్రాలకు చేర్స్,ఆట వస్తువులు లేకపోవడం వలన పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి అంగన్వాడి కేంద్రాల పరిస్థితి ప్రభుత్వానికి వివరించి పిల్లల సమస్యకు పరిష్కారం చూపలన్నారు. అనంతరావు పల్లిలో ఆయా,దాచారం లో టీచర్ పోస్ట్ లు ఖాళీ అయి నెలలు గడుసున్నా భర్తీ చేయని కారణంగా అదనపు బారంతో అంగన్వాడి కేంద్రాలు నడుస్తున్నాయన్నారు.



కాంగ్రెస్ అధికారం కొస్తే రూ 4 వేల పింఛన్

నవ తెలంగాణ- గజ్వేల్



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే రూ 4 వేలు పెన్షన్ అందిస్తామని గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు మాత్రమే కాకుండా బీడీ కార్మికులు, డయాలసిస్ పేషెంట్లు , ఒంటరి మహిళలు కల్లుగీత , చేనేత కార్మికులందరికీ నాలుగు వేల రూపాయల పెన్షన్ అందజేస్తామని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిలుస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేస్తామని ఆయన అన్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత పార్టీ నాయకులు జోష్ పెరిగిందని కెసిఆర్ మాయమాటలను నమ్మేస్థితిలో యువకుల్లేరని ఆయన ఇచ్చిన మోసపూరిత హామీలు ప్రజలు యువకులు గమనిస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా సైనికుల పనిచేస్తామని చేస్తామన్నారు. తొమ్మిది సంవత్సరాల్లో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన తెలంగాణ ప్రభుత్వం కనీసం రుణమాఫీ చేయలేదు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదన్నారు.

నంగునూరులో వర్థంతి వేడుకలు

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు గురువారం నిర్వహిం చారు. ఆయన విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల గ్రామ పంచా యతీ కార్మికులు దేవుల పల్లి రాజమౌళి, ఎమ్మార్పీ ఎస్ టీస్ జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ మాదిగా తదితరులు పాల్గొన్నారు.

కరెంటు షాక్‌తో మూడు పాడి గేదెలు మృతి

నవ తెలంగాణ-సిద్ది పేట అర్బన్



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మూడు పాడి గేదెలు మృతి చెందిన సంఘటన సిద్ది పేట అర్బన్ మండలం గాంధీనగర్‌లో గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బర్ల మల్లయ్య అనే వ్యక్తి పాడి గేదెలు తమ వ్యవసాయ బావి సమీపంలో పచ్చి గడ్డి మేస్తూ పక్కనే ఉన్న కుంటలోకి నీళ్ల త్రాగడానికి వెళ్లాయి. కుంట పక్కనే విద్యుత్ స్తంభం ఉండడంతో అక్కడి సపోర్ట్ వైర్‌కు గేదెలు తాకాయి. దీంతో షాక్ తగలడంతో అవి అక్కడికక్కడే మృతి చెందాయి. మూడు పాడి గేదెల విలువ సుమారు రెండు లక్షల వరకు ఉంటుందని ప్రభుత్వం పాడి రైతును ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ రేణుక శ్రీనివాస్, ఎంపీటీసీ మమతా యాదగిరి లు కోరారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

నవతెలంగాణ-నంగునూరు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి భాధ్యత అని ప్రజాప్రతినిధులు కోరారు. గురువారం నంగునూరు మండల పరిధిలోని సిద్దన్నపేట గ్రామంలో తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధానం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బెదురు తిరుపతి, పంచాయతీ కార్యదర్శి రవి, నాయకులు భాస్కర్ రెడ్డి, మల్లేశం, కారోబార్ కనకరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పేదలకు అండగా ఉంటుంది



నవ తెలంగాణ -గజ్వేల్

బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని పిసిసి డెలిగేట్ సభ్యులు మాదాటి జస్వంత్ రెడ్డి గురువారం గజ్వేల్ మండలం కోల్గూర్ గ్రామానికి చెందిన కమ్మరి సత్తయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ కాంగ్రెస్ కమిటీ డెలిగేట్ సభ్యులు మాదాడి జస్వంత్ రెడ్డి వారి కుటంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని కుటుంబాలకు ఆదుకునేందుకు బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన చెప్పారు. మాజీ సర్పంచ్ తంగేళ్లపల్లి ప్రభాకర్ , మండల నాయకులు బురుగుపల్లి క్రిష్ట రెడ్డి. దేవేందర్ చౌదరి విశ్వబ్రాహ్మణ మండల ప్రధాన కార్యదర్శి విక్రమాచారి, మైనార్టీ నాయకులు అస్గర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవ తెలంగాణ - దౌల్తాబాద్

కాశి పుణ్యక్షేత్రంతో పాటు పలు దేవాలయాలను దర్శించుకుని తిరిగి వస్తుండగా మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని బోనాల గ్రామ సమీపంలో సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి పబ్బా మాధవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు పబ్బ అశోక్ గుప్త, జూలై మూడవ తేదీ తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని సికింద్రాబాద్ లోని యశోద, మండలం గొడుగుపల్లి గ్రామానికి చెందిన చందా రాములు తన వ్యవసాయ క్షేత్రంలో జరిగిన అడవి పందుల దాడిలో తీవ్ర గాయాలపాలై హైదరాబాద్ వెల్నాక్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలను వేరువేరుగా పరామర్శించి హాస్పిటల్ యాజమాన్యంతో మెదక్ పార్లమెంటు సభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా కార్యకర్తకు ఆపద వస్తే అండగా ఉండే ప్రభుత్వం బీఆర్ ఎస్ ప్రభుత్వం అని అన్నారు.వారితో పాటు దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ మాజీ దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, తిరుమలాపూర్ తాజా మాజీ సర్పంచ్ ససుగుగారి యాదవ రెడ్డి, గువ్వలేగి బిఆర్ఎస్ నాయకులు అల్లి మధుసుదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కల్లు గీత కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి



- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్
- మున్సిపల్ శాఖ మంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- 10న జిల్లా కలెక్టరేట్ ఎదుట గీత కార్మికులు ధర్నా

నవతెలంగాణ-చేర్యాల

గీత కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్ కోరారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని సంఘం కార్యాలయంలో కేజీకేఎస్ పట్టణ కమిటీ గురువారం గుడాల గణేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి అరుణ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత అక్టోబర్ మాసంలో యాదగిరిగుట్ట పట్టణంలో జరిగిన తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను పురస్కరించుకొని జరిపిన గీత కార్మికుల భారీ బహిరంగ సభ ప్రభావంతో మునుగోడు ఉప ఎన్నికల సమయంలో గౌడ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ రాష్ట్రంలోని కల్లు గీత కార్మికులకు, గౌడ సోదరులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఈ నెల 10న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. సభ్యత్వం ఉన్న ప్రతి గీత కార్మికునికి మోటార్ బైకులు, రాష్ట్ర టాడి కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి రాష్ట్రంలోని గీత కార్మికులందరికీ ఉచితంగా సేఫ్టీ మోకులు అందించాలని డిమాండ్ చేశారు. బిసి కుల వృత్తిదారులకు ప్రభుత్వం ఇస్తామన్నా లక్ష రూపాయల ఆర్థిక సహాయం గౌడ కులస్తులకు, కల్లుగీత కార్మికులకు వర్తింపచేయాలని, గీత కార్మికులందరికీ సాధరణ మరణాలకు కూడా ఐదు లక్షల రూపాయలు, గీతన్న బీమా పథకం ఇవ్వాలని, వృత్తిలో ప్రమాదవశత్తూ చెట్టుపై నుంచి క్రింద పడి మృతి చెందినా, గాయాలైనా కార్మికులకు ఇస్తున్న ఎక్స్ గ్రేసియా రూ. 10 లక్షలకు పెంచాలని, మెడికల్ బోర్డు నిబంధనలు తొలగించాలని, సొసైటీలకు 5 ఎకరాల భూమి కేటాయించి, కల్లుకు మార్కెట్, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలకు ప్రభుత్వం రూ.5 వేల కోట్ల బడ్జెట్లో కేటాయించాలన్నారు. 560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇవ్వాల న్నారు. ఈ నెల 10న సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు వేలాది మంది కల్లు గీత కార్మికులు అధిక సంఖ్యలో తమ వ్యక్తిగత దరఖాస్తుల తో హాజరు కావాలని కోరారు.ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మేరింఢ్ల శ్రీనివాస్, గొట్టిపర్తి రాజు,గుడాల రాజయ్య, చెక్కిళ్ల కనకయ్య, ఉత్కం అజయ్, ఉత్కం శేఖర్,పచ్చిమడ్ల శ్రీనివాస్, నరిగే మల్లేశం, పచ్చిమడ్ల కృష్ణమూర్తి, కొంతం శ్రీహరి, గుడాల శ్రీనివాస్, గుడాల బాలయ్య,కొయ్యడ బాల్ రాజు,పచ్చిమడ్ల నర్సింహులు, బైరగొని పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

ఎగువ ప్రాంతంలో వర్షం



నవతెలంగాణ-నంగునూరు

ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు ఖాత, ఘణపూర్, అక్కెనపల్లి గ్రామ శివారు ప్రాంతాల్లో ఉన్న పెద్ద వాగు నిండి ప్రవహిస్తుంది. కుండపోత వర్షాలకు మాత్రమే తడిసి ముద్దయ్యే నంగునూరు పెద్ద వాగును ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు జల రికార్డుగా సంతరించుకుంది. గత యాసంగి కాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు సాకారం వల్ల రంగనాయక సాగర్ నుంచి పెద్ద వాగులోకి నీరు మళ్లించారు. సిద్దిపేట నియోజకవర్గం నంగునూరు మండలంలోని పెద్ద వాగును గోదారమ్మ మండుటెండల్లో ముద్దాడి పరవళ్లు తొక్కింది. ఘనపూర్ , అక్కెనపల్లి చెక్ డ్యామ్‌లో ఇంకా నీరుంది. ఆ నీటికి తోడు వర్షపు నీరు రావడంతో నీటి ప్రవాహం పెరిగింది. నంగునూరు మండలంలోని పెద్దవాగుపై 9 చెక్ డ్యాములు కలవు. గత యాసంగి కాలంలో రంగనాయక సాగర్ కుడి కాలువ నీటితో ఐదవ చెక్ డ్యాం అయిన పెద్దోళ్ల బావి చెక్ డ్యామ్‌లోకి నంగునూరు మండలం నాగరాజు పల్లి చౌటచెరువు మత్తడి దూకి నీరు చేరింది. ఈ చెక్ డ్యాం నిండిన తర్వాత దిగువ గల మరో నాలుగు చెక్ డ్యాములు కూడా నిండనున్నాయి. దీంతో1200 ఎకరాలు ఖరీఫ్‌లో సాగుకు ఉపయోగపడుతుంది. వాగు అవతలి గ్రామాలకు దాదాపు 5 వేల ఎకరాలు ఆయకట్టుకు నీరు అందించవచ్చు. భూగర్భ జలాల ద్వారా మరో 1200 ఎకరాల ఆయకట్టు లబ్ధి చేకూరుతుంది. గత యాసంగి సీజన్లో నంగునూరు మండలంలోని 25 చెరువులు, కుంటలు, ఐదు చెక్ డ్యాములు రంగనాయక సాగర్ కుడి కాలువ ద్వారా నీరు నింపడం జరిగింది. ఇందులో ఐదు చెక్ డ్యాములు, ఐదు చెరువులు మత్తడి దుంకాయి. ఆ నీటికి వర్షపు నీరు చేరడంతో పెద్దవాగు ప్రవహిస్తుంది. ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షానానికి చేర్యాల, అర్జున్ పట్ల, ఆకునూరు,తోర్నాల, దూల్మిట, లింగాపూర్,ఖాతా, జాలపల్లి, నంగునూరు మండలంలోని పెద్ద వాగులో నీటి ప్రవాహం కలుస్తుంది. ఏది ఏమైనాప్పటికీ వర్షాల కోసం ఎదురుచూస్తున్న ఆయకట్టు రైతులు ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షానికి పెద్ద వాగు ప్రవహించడంతో నంగునూరు మండలంలో ఉన్న 9 చెక్ డ్యామ్ లో నీరు చేరడంతో రైతులు, ఆయకట్టుదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కేసీఆర్ వైపే గజ్వేల్ ప్రజలు



నవ తెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ వైపే గజ్వేల్ నియోజకవర్గం ప్రజలు ఉన్నారని ప్రతిపక్షాలు తెలుసుకోవాలని మర్కుక్, కొండపాక మండలాల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, నూనె కుమార్ యాదవ్ అన్నారు. గురువారం గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి 60 సంవత్సరాల ముందుకు పోయిందని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల పరిపాలన చేస్తే గజ్వేల్‌లో తట్టు మట్టి కూడా ఎత్తలేదని వారు విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రెండుసార్లు పోటీ చేయడం వల్ల గజ్వేల్ నియోజకవర్గం రూపురేఖలు మారినట్లు వారు గుర్తు చేశారు. మరోసారి కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుంచే పోటీ చేస్తున్నారని వారు తెలిపారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు పగటి కలలు కంటున్నాయని ఆ రెండు పార్టీలకు డిపాజిట్ కూడా రాదని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేయడం వల్లే ఇంత అభివృద్ధి జరిగిందని దేశ విదేశాల నుంచి గజ్వేల్ అభివృద్ధిని చూసి వారి వారి రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు గజ్వేల్ ఆదర్శంగా తీసుకుంటున్నారని వారు అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో దశాబ్ద కాలం ముందుకు తీసుకెళ్లిన కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని గజ్వేల్ నియోజకవర్గం ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఏ ఇంటికి వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అందని ఇల్లు లేదని తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో జరిగిన అభివృద్ధి కేసీఆర్ పాలనకు నిదర్శనమని అన్నారు. గజ్వేల్ లో జరిగిన అభివృద్ధిని చూడకుండా ప్రతిపక్షాలు ఇష్టాసారంగా వ్యవహరిస్తున్నాయని, ఇది బాధాకరమన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాల్లోని పేద ప్రజలు గృహలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిరుపేద కుటుంబాలను కోరారు. గజ్వేల్ నియోజకవర్గం లో ఇంత అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్ మళ్లీ గజ్వేల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని, అభివృద్ధి ఫలాలు పొందిన గజ్వేల్ నియోజకవర్గ ప్రజలంతా లక్ష మెజార్టీ ఇచ్చి కేసీఆర్‌ను గెలిపించి బిఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకుంటారన్నారు.

అక్రమ నిర్మాణం ఆపాలని వినతి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

కాళేశ్వరం కాలువ ద్వారా తీసిన మొరం మట్టిని అక్రమంగా చెరువు శికంలో పోసి అక్రమంగా చెరువులో నిర్మాణం చేస్తున్న సుమన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలపై చర్యలు తీసుకొవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు గోదా అరుణ్ కుమార్‌లు అన్నారు. గురువారం గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ ఐ ఓ సి బిల్డింగ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ సత్యవత్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు మండలం కొక్కొండ గ్రామ పరిధిలో ఉన్న బండచెరువుకు వచ్చే నీటికి అడ్డంగా మట్టిని పోసి పెట్రోల్ బంక్ నిర్మాణం చేపట్టాలని మరమ్మతులు చేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన సుమన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలపై చర్యలు తీసుకొని మట్టిని తొలిగించే విదంగా చూడాలన్నారు. బండచెరువు పరిధిలో సుమారు 300ఎకరాల ఆయకట్టు ఉందని, ప్రస్తుతం చెరువుకు అడ్డంగా మట్టిని పోయడం వలన చెరువులోకి వచ్చే నీరు రావడం లేదన్నారు. సుమారు 5ఎకరాల విస్తీర్ణంలో 2మీటర్ల ఎత్తులో మట్టిని పోయడంతో చెరువు నీటి సమార్థం తగ్గడం జరుగుతుందన్నారు. ఎఫ్ టి ఎల్ పరిధిని తొలిగించడం జరిగిందని, దీనిపై స్థానిక రెవెన్యూ అధికారులకు వినతిపత్రం ఇచ్చిన పట్టించుకోవడం లేదన్నారు. పెట్రోల్ బంక్ నిర్మాణం కొనసాగుతున్నదని వెంటనే ఆపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.లేదంటే గ్రామానికి, రైతులకు నష్టం చేసే విదంగా, ఉపాధి కోల్పోయే విదంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. రోడ్డుకు ప్రమాదంకు కారణం అవుతున్న పెట్రోల్ బంక్ యాజమాన్యం పై చర్యలు తీసుకొని,అక్రమంగా పోసిన మట్టిని వెంటనే తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో హైమద్,శ్రీరాములు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్ట్రీట్ లైట్స్ ప్రారంభించిన మంత్రి



నవతెలంగాణ- సిద్దిపేట కలెక్టరేట్

సిద్దిపేట జిల్లా స్థానిక సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం నుంచి పోలీస్ కమిషనర్ కార్యాలయం వరకు రాజీవ్ రహదారి డివైడర్ పొడవున ఆర్ అండ్ బి శాఖ ద్వారా రూ.45 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 36 బటర్ ఫ్లై స్ట్రీట్ లైట్లు, 3 హైమాక్స్ లైట్లను మంత్రి తన్నీరు హరీష్ రావు బుధవారం రాత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్వో లక్ష్మీ కిరణ్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థ గృహాలను ఖాళీ చేయాలి



నవ తెలంగాణ-సిద్దిపేట

ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి పట్టణ వాసులు జాగ్రత్తలు తీసుకోవాలని, శిథిలావస్థకు చేరిన గృహాలను ఖాళీ చేయాలని కమిషనర్ సంపత్ కుమార్ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అపార్ట్మెంట్‌లలో గల సెలార్‌లలో వర్షపు నీరు నిలిచే అవకాశం ఉన్నందున, సెలార్‌లలో గల ప్యానల్ బోర్డ్ లను వెంటనే గ్రౌండ్ ఫ్లోర్ గాని లేదా ఆ పైన ఫ్లోర్‌కను గాని మార్చాలని సూచించారు. వర్షపు నీరు చేరినప్పుడు నీటిని వెంటనే తొలగించేందుకు డీ వాటరింగ్ మోటార్స్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని సూచించారు. ఇప్పటికే టౌన్ ప్లానింగ్ సిబ్బంది ద్వారా పట్టణంలోని అపార్ట్మెంట్‌లకు నోటీసులు జారీ చేశామని, శిథిలావస్థకు చేరిన గృహాలలో నివసించే వారు ఇతర సురక్షిత గృహాలకు ముందస్తుగా వెళ్లాలని లేనిచో వర్షాల కారణంగా శిథిలావస్థకు చేరిన గృహాలు కూలినట్లైతే ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగే ప్రమాదముందన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం



నవ తెలంగాణ-గజ్వేల్

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహారం పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమన్నారు. మానవ సేవే మాధవ సేవ అంటూ గత రెండు సంవత్సరాలుగా గోలి సంతోష్, మతీన్ లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్ష పదవిలో ఉండి అల్పాహారం పంపిణీ చేశామన్నారు. నూతనంగా ఎన్నికైన లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మూడవ సంవత్సరం అల్పాహార పంపిణీ కార్యక్రమం ప్రారంభించుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, భాగ్యలక్ష్మి దుర్గా ప్రసాద్, కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్,హైదర్ పటేల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మతీన్, లయన్ రామ్ పనిధర్ రావు, లయన్ పరమేశ్వర చారి, రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ, రీజియన్ సెక్రటరీ సంజయ్ గుప్త, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్, లయన్ అజయ్, నాగేందర్, ఎల్లం రాజు,నర్సింలు, దొంతుల సత్యనారాయణ, గుడాల నాగేష్, సామ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని చేబర్తి గ్రామానికి చెందిన వడ్ల రవి చారి (38) ఇటీవల మృతి చెందాడు.గురువారం పదవ తరగతి పూర్వ విద్యార్థి కరెంటు సురేష్, బాధిత కుటుంబాన్ని పరామర్శి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి శమ్మని కనక రాజు, వడ్ల రాజు,రమేష్,తదితరులున్నారు.

మహిళాసాధికారిత కాంగ్రెస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-దుబ్బాక

మహిళా సాధికారిత కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గ నాయకురాలు కత్తి కార్తీకగౌడ్ అన్నారు. గురువారం దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో "ఇందిరమ్మ భరోసా అభియాన్" అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కత్తి కార్తీక గౌడ్ వార్డు మహిళలతో సమావేశమై వారి బాగోగుల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, బీజేపీ, బీఆర్ఎస్‌లతో మహిళలకు న్యాయం జరగదని, కాంగ్రెస్ పార్టీతోనే మహిళా సాధికారత లభిస్తుందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. కాంగ్రెస్ నాయకులు కొత్త దేవిరెడ్డి, మిద్దె భూపాల్ గౌడ్, ఐరేని సాయితేజ గౌడ్, కర్నాల్ శ్రీనివాస్ రావు,అశోక్ రెడ్డి, ఎల్లం ఉన్నారు.


రానున్న ఎన్నికల్లో దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం



నవతెలంగాణ-తొగుట

రానున్న ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని చెరుకు శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అక్కం స్వామికి రెండవ సారి నియామక ఉత్తర్వులు అందజేశారు.అనం తరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తమని,కాంగ్రెస్ విజయానికి కార్యకర్తలు, నాయకులు శ్రమించాలని సూచించారు. 2023 సంవత్సరంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.తన నియామకానికి కృషి చేసిన పిసిసి అధ్య క్షుడు రేవంత్ రెడ్డి,డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి మండల అధ్యక్షుడు అక్కం స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

నరేంద్ర మోడీ సభను జయప్రదం చేయండి



నవతెలంగాణ-చేర్యాల

హనుమకొండలో ఈ నెల 8న నిర్వహించే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను జయప్రదం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో గురువారం చేర్యాల రూరల్, చేర్యాల టౌన్, కొమురవెల్లి, మద్దూరు,దూలిమిట్ట మండలాల అధ్యక్షులు,ముఖ్య కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జనగామ నియోజకవర్గం కో కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు అంకుగారి శశిధర్ రెడ్డి, పోతుగంటి రామదాసు, చేర్యాల రూరల్ మండల అధ్యక్షులు కాశెట్టి పాండు, మద్దూరు మండల అధ్యక్షులు నలసాని భాస్కర్ రెడ్డి,దూలిమిట్ట మండల అధ్యక్షులు ధరావత్ బిక్షపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మంచి ఫలితాలతో ఆదర్శంగా నిలవాలి



నవతెలంగాణ కొండపాక

చిన్నప్పటి నుంచే కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి గ్రామానికి ఆదర్శంగా నిలవాలని కొండపాక మండలం దుద్దెడ గ్రామ సర్పంచ్ ఆరేపల్లి మహదేవ్ గౌడ్ అన్నారు. దుద్దెడ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించడంతోపాటు ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థులను గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుద్దెడ పాఠశాలకు ఎంతో చరిత్ర ఉందని ఆ చరిత్రను కాపాడుతూ ముందుకు సాగాలని తెలిపారు. ప్రస్తుత సంవత్సరంలో బడిబాట కార్యక్రమంలో అత్యధికంగా 71 మంది చేరడం అభినందనీయమని ఈ సందర్భంగా ఉపాధ్యాయులను అభినందించారు. ఉత్తమ ఫలితాల సాధనకు ఇలాగే కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ట్రిబుల్ ఐటీ లో సీటు పొందిన అజయ్ కుమార్, పవన్ కళ్యాణ్ లను చాలువతో సత్కరించి అభినందించారు.

కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యంగా పనిచేయాలి



నవతెలంగాణ-దుబ్బాక

వచ్చే ఎన్నికల్లో దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం దుబ్బాక పురపాలిక పరిధిలోని చెరుకు శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ మండల కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన వారికి నియామక పత్రాలు శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.దుబ్బాక- కొంగరి రవి,మిరుదొడ్డి-రాజేశం,అక్బర్ పేట భూంపల్లి- అక్కపల్లి బాల్ నర్సాగౌడ్,దౌల్తాబాద్-పడాల రాములు,రాయపోల్-టి.సుధాకర్,తొగుట-అక్కం స్వామి,చేగుంట-వడ్ల నవీన్ కుమార్,నార్సింగి-శ్రీనివాస్ గౌడ్ లను ఆయా మండలాలుగా పార్టీ అధిష్టానం నియమించినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.అనంతరం వారికి శాలువాలు కప్పి సన్మానించారు.దుబ్బాక లోకాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షుడు నర్మెట ఏసురెడ్డి పలువురున్నారు.

ఖాతలో డిజిటల్ స్లేట్స్ పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం ఖాత ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం గ్రామ సర్పంచ్ చల్ల దశమంతా రెడ్డి డిజిటల్ స్లేట్స్ పంపిణీ చేశారు. ఆదిత్య దేవ్ పటేల్ వారి ఆధ్వర్యంలో ఆకుల దేవయ్య డిజిటల్ స్లేట్స్‌కు ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు. పాఠశాలలో చదువుతున్న ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిగా తీసుకోవాలి



నవ తెలంగాణ- గజ్వేల్

బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని, దళిత సమాజాభివృద్ధికోసం వారు చేసిన సేవలు గొప్పవని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో బాబూ జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతి సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగజ్జీవన్ రామ్ అని ఆయన అన్నారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉపప్రధాని పదవితో పాటు, పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి ఆయా రంగాల్లో తనదైన ముద్రను, భారతదేశ పురోభివృద్ధికి పునాదులు వేసారని , దళితులు, వెనుకబడిన తరగతులు, అణచివేతకు గురైన వర్గాల ఉన్నతి కోసం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు, కార్మికోద్యమాలను నడిపారని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జకీయోద్దీన్, కౌన్సిలర్లు బొగ్గుల చందు, బబ్బూరి రజిత గౌడ్, కూరకుల శ్రీనివాస్, దుర్గాప్రసాద్, ఫర్జానా బేగం, చిప్పల యాదగిరి పాల్గొన్నారు.

శ్యామ ప్రసాద్ ముఖర్జీ నేటి తరానికి స్ఫూర్తిదాయకం



నవ తెలంగాణ-దుబ్బాక

డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బుధవారం దుబ్బాక పురపాలక కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి అంబటి బాలేష్ గౌడ్ ఆధ్వర్యంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అఖండ భారతావని కోసం తన ప్రాణాల్ని అర్పించాడని కొనియాడారు.ఆయన పోరాటం నీటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.బిజెపి రాష్ట్ర నాయకులు కిష్టమ్మగారి సుభాష్ రెడ్డి,సున్కోజి ప్రవీణ్, భాస్కర్,పలువురున్నారు.

తుక్కాపూర్ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-తొగుట

తుక్కాపూర్ గ్రామానికి చెందిన స్మశాన వాటిక, డంపింగ్ షెడ్ తక్షణమే నిర్మించాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు డిమాండ్ చేశారు. గురువారం తుక్కాపూర్ గ్రామంలో ధ్వంసమైన డంపింగ్ యార్డ్, స్మశాన వాటికను గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. రాత్రికి రాత్రి స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ ధ్వంసం చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులతో కలిసి సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయానికి బస్సుల్లో వెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోమవారం రాత్రి కొందరు ప్రైవేట్ సంస్థకు సంబంధించిన వ్యక్తులు గ్రామా నికి సంబంధించిన డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక ధ్వంసం చేయడమేమిటని ప్రశ్నించారు. సంఘటన స్థలం నుంచి జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో మాట్లాడడానికి ఎమ్మెల్యే ప్రయత్నించగా సరైన సమాధానం రాకపోవడంతో గ్రామస్తులతో కలిసి సిద్దిపేట కలెక్టరేట్‌కు వచ్చామని తెలిపారు. తుక్కపూర్ గ్రామానికి గతంలో ఇస్తానన్న ప్లాట్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. గ్రామానికి నూతనంగా మళ్ళీ డంపింగ్ యార్డ్, స్మశాన వాటి కను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న సబ్ స్టేషన్ నుంచి సిద్దిపేట వెళ్లే లింకు రోడ్డు సమస్య పరిష్కరించి దారి ఇవ్వాలని లేదా నూతనంగా బ్రిడ్జ్ నిర్మించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుక్కాపూర్ సర్పంచ్, బీజేపీ మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం,బీజేపీ సీనియర్ నాయకులు విభీషన్ రెడ్డి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఇన్సూరెన్స్ డబ్బుల అందజేత



నవ తెలంగాణ-సిద్దిపేట

మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు లింగారెడ్డి పల్లిలో పురుషుల పొదుపు సంఘంలో సభ్యులు ఇటీవల అకాల మరణం పొందిన మంతురి చెంద్రశేకర్, కొలుపుల బాలయ్యల కుటుంబీకులు పుష్ప, భరతవ్వలకు రూ రూ.80 వేలు సంఘ అధ్యక్షులు కొల్ల వెంకట్ రెడ్డి పాలకవర్గ సభ్యుల అధ్వర్యంలో ఇన్సూరెన్స్ డబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, మన వార్డు లో 18 సంవత్సరాలు నిండిన యువకులు సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. నేటి పొదుపు భవితకు రేపటి వెలుగు అవుతుందన్నారు. అంతేకాకుండా ఒక్క రూపాయి వడ్డీ తో ఎలాంటి తాకట్టు లేకుండా రుణాన్ని పొందవ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం పురుషుల పొదుపు సంఘంలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నల్ల తిరుపతిరెడ్డి, పాలకవర్గ సభ్యులు కదుర్ల రాజు, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, పోతుల ఆనందం, మధుసూదన్ రెడ్డి, నాగరాజ్ ,ఆకారం రామచెంద్రం, వెంకటరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయండి



నవతెలంగాణ- గజ్వేల్

పనులు వేగవంతం చేయాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 16 వార్డులో ఆయన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్ల పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆయన సంబంధిత శాఖ అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. రూ 23 కోట్లతో 20 వార్డులలో సీసీ రోడ్ల పనులు చేపట్టామని ఆ పనులు వెంటనే పూర్తి చేసిన తర్వాత రెండో విడత నిధులు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు ప్రత్యేక దృష్టితో గజ్వేల్ లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. నిధుల కొరత లేదని పనులు పూర్తి చేయాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దాలని ఆయన పేర్కొన్నారు. కౌన్సిల్ సభ్యులు భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, మొదటి వార్డు కౌన్సిల్ సభ్యులు బొగ్గుల చందు తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతో ఉండాలి



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్ర జ్ఞాపూర్ మున్సి పల్ పరిధిలోని ప్ర జలు ఐకమత్యంగా ఉండాలని కుల మతాలక తీతంగా గౌరవిం చుకోవాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు కరీం జన్మదిన సందర్భంగా స్థానిక మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో శాంతియుతం నిలబడాలని ఆయన కోరుకున్నారు. పట్టణ ప్రశాంతతకు కృషి చేసిన పోలీసులకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు బాలమణి శ్రీనివాస్ రెడ్డి, భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, సహిన సమీర్, బొగ్గుల చందు, రహీముద్దీన్, అర్చన శివకుమార్ తదితరులు కరీమును ఘనంగా సన్మానించారు.